కర్నూలు | నంద్యాల
వార్త
7 నవంబర్, 2022 సోమవారం పేజీలు 4

# ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్లు..!

**- మూడేళ్ల సుపరిపాలన స్వర్ణయుగం.. : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు, నవంబరు 6, ప్రభాతవార్త :** ప్రజాసంక్షేమానికి పునాది వేసిన ముఖ్యమంత్రి జగనన్న ప్రజాసంకల్పయాత్ర అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ప్రజాసంకల్పయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తవ్వడంతో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 341 రోజుల పాటు ప్రజాక్షేత్రంలో పాదయాత్రగా 3648కి.మీలు నడిచి ప్రజల్లో నేను విన్నాను.. నేను ఉన్నాను..అనే భరోసా కల్పించారన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత నవరత్నాల పథకం ద్వార రాష్ట్ర ప్రజల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం మూడేళ్ల సపరిపాలన స్వర్ణయుగంలా ఉంద న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,



ఎంపిపి కురువ శ్రీరాములు, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, మండల కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హనుమయ్య, సర్పంచ్‌లు నాగరాజు, దేవిరెడ్డి తదితరులున్నారు.

# సంకలాపురం గ్రామంలో.. గడప గడపకు మన ప్రభుత్వం



**బనగానపల్లె, నవంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని సంకలాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు ఏవిధంగా అవుతున్నాయి అంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హులైన వారు ఎవరైనా వారికి సంక్షేమ పథకాలు అందకుంటే వారికి పథకాలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సంకలాపురం నుంచి కైప గ్రామానికి వెళ్లాలంటే వర్షాకాలంలో చెరువు నిండడంతో ఆ నీరు తూము ద్వారా పారుతుండడంతో విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో వాటికి శాశ్వత పరిష్కారం చేయడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే గ్రామంలో స్మశానవాటికకు వెళ్లాలంటే కిందిరస్తా ద్వారా వెళ్లలేకపోతున్నామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచారకార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, కైప గ్రామ సర్పంచ్ కొగిల లక్ష్మమ్మ, మద్దిరాల వెంకటరెడ్డి, జడ్డు రామచంద్రారెడ్డి, మద్దిరాల శ్రీనివాసరెడ్డి, జడ్డు సుబ్బారెడ్డి, బొమ్మిరెడ్డి రామసుబ్బమ్మ, రాజారెడ్డి, కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, ఒడిశాల శ్రీనివాసరెడ్డి, ప్రతాప్ యాదవ్, మధుసుధాకర్, బోయ శ్రీరామ్, బాషా, రమణారెడ్డి, గోసాని శంకర్‌రెడ్డి, ఒడిశాల ఇంద్రసేనారెడ్డి, ఒడిశాల సత్య నారాయణరెడ్డి, సాధుల సత్యనారాయణరెడ్డి, ఎంపిడివో శివరామయ్య, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**"పెద్దల సభగా పేరొందిన శాసన మండలి ఎన్నికల సమరాంగణ సెగ ప్రారంభమయింది.. ఈ శాసనమండలిలో వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులు కొలువు తీరుతారు.. ముఖ్యంగా ప్రజాస్వామ్య ప్రక్రియలో చట్టాలు చేయడంలో శాసన సభ కీలక పాత్ర పోషిస్తుంది.. దీంతో అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పించే క్రమంలో భాగంగా జోన్‌ల వారీగా ఉపాధ్యాయ వర్గం నుంచి ఒక సభ్యుడిని, విద్యావంతుల నుంచి ఒక సభ్యుడిని ఎంపిక చేసుకోవడం జరుగుతుంది.. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఎంఎల్‌సీ ఎన్నికల వేడి పుంజుకుంది.. రాజకీయ పార్టీలే స్వయంగా రంగంలోకి దిగడంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలు మారుతున్నాయి..**

**కోసిగి, ప్రభాతవార్త :**

దేశస్థాయిలో పార్లమెంటులో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎంపికైన సభ్యులకు లోక్‌సభ, అలాగే పరోక్ష ఎన్నికల ద్వారా ఎంపికైన సభ్యులకు పెద్దల సభగా పేరొందిన రాజ్యసభ ఉంటాయి.. ఇక రాష్ట్రస్థాయిలో ప్రత్యక్ష ఎన్నికలకు శాసనసభ, పరోక్ష ఎన్నికలకు సంబందించి శాసనమండలి ప్రాతినిథ్యం వహిస్తున్నాయి.. గతంలో ఎంఎల్‌సీ ఎన్నికలకు గానూ గ్రాడ్యుయేట్లు నియోజక వర్గ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పాలు పంచుకున్నప్పటికీ, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో పాల్గొనింది లేదు.. అయితే ప్రస్తుతం జరుగుతున్న అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు సంబందించి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలు రెండింటిలోనూ సత్తా చాటాలని అధికార పార్టీ ఉవ్విళ్లూరుతోంది.. అందుకు తగ్గట్టుగా రెండు నియోజకవర్గాలకు అభ్యర్థులను ముందుగానే ప్రకటించి సవాల్ విసిరింది.. కాగా పీడీఎఫ్ అభ్యర్థులుగా కత్తి నరసింహరెడ్డి, పోతుల నాగరాజులు రంగంలో ఉన్నారు..ఇక

• వివరాలు 2లో

- నేటితో ముగిస్తున్న ఓట్ల నమోదు ప్రక్రియ..
- వేగం పుంజుకున్న నమోదు కార్యక్రమం..
- గ్రాడ్యుయేట్ల చుట్టు తిరుగుతున్న అధికారులు..
- విజయం సాధించాలని అధికార పార్టీ పంతం..
- గట్టి పోటీ ఇస్తున్న ప్రతిపక్ష పార్టీలు..
- ముమ్మరంగా అభ్యర్థుల ప్రచారం..



# శాసనమండలి.. సమరాంగణ సెగ..!



# సచివాలయాలలో.. దోపిడీ షురూ..!

: జగనన్న మానస పుత్రిక ఆభాసుపాలు
: నవరత్నాల లబ్ధిదారుల నుండి వసూళ్లు
: ఒకటి పది సార్లు తిప్పించుకోవడంతో వసూళ్లు
: ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదుల వెల్లువ
: అవినీతిపై ఎలాంటి హెచ్చరికలు లేకపోవడమే కారణం

**ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయాలు అవినీతికి చేరువ అవుతున్నాయి. ఇళ్ల వద్దకే సేవలు అందించాల్సిన వ్యవస్థ ఇళ్ల వద్దకే వచ్చి పీడించుకు తింటోంది. పెన్షన్ మొదలు ప్రతి సంక్షేమ పథకంలో ఎంతో కొంత రాబట్టుకోవాలనే ఉద్దేశ్యంతో దోపిడీ ప్రారంభించాయి. సంక్షేమ పథకాలలో డబ్బు వచ్చిందా... ? మరుసటి సంవత్సరం జాబితాలో నీ పేరు ఉండాలా వద్దా... అన్ని బెదిరించి మరి దోచుకుంటున్నారు. నిక్కచ్చిగా చెప్పాలంటే సచివాలయ వ్యవస్థపై ప్రజలలో ఎక్కడా సానుకూలత లేదు. చాలా మందిలో వ్యతిరేకత ఉండగా, మిగిలిన వారిలో ఎదో సంబంధం లేని వ్యవస్థను నడిపిస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది. ఈ వ్యవస్థ జగన్ ప్రభుత్వానికి ప్రజలలో బలం పెంచుతుందనుకోవడం వట్టి భ్రమ. ఈ మధ్య కాలంలోనే సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం తెలిసిందే. రెగ్యులర్ అయిన నాటి నుంచి వారిలో ధీమా పెరిగింది. అంతకు ముందు గుట్టుగా వచ్చిన కాడికి తీసుకునే వారు ఇప్పుడు "ఇవ్వాల్సిందే" అనే స్థాయికి వచ్చారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే ఏడాదిన్నరలో ఆ కలుపుమొక్కలు వరవృక్షాలై ఎన్నికలపై ప్రభావం పడేలా చేస్తాయనడంలో సందేహం లేదు.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

# 'బుగ్గన'తో గ్రామస్థుల 'ఐక్యతాయాత్ర'..!

: 'పెద్దమల్కాపురం'కు రూ.3కోట్లతో 'తారురోడ్డు'
: 4కి.మీ.'నడిచివచ్చి' రోడ్డు ప్రారంభించిన 'బుగ్గన'
: 'బుగ్గన'తో కలిసి గ్రామప్రజల 'ఐక్యతాయాత్ర
: 'పాదయాత్ర'లో బుగ్గనకు అడుగడుగున 'జనహోరు'
: మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు
: రోడ్డువేసేందుకు ఇన్నేళ్ళా?... ప్రశ్నించిన 'బుగ్గన
: 'కోట్ల-కెయి'లపై బుగ్గన సంధించిన 'మాటల తూటాలు'
: 'అభివృద్ధి'కాదు కావాల్సింది 'అందలం' అంటూ విమర్శ
: మంచిపనులను 'తరతరాలు' తలచుకోవాలన్న బుగ్గన





**డోన్, నవంబరు 6, ప్రభాతవార్త** ఆగ్రామం నియోజకవర్గ కేంద్రమైన డోన్ పట్టణానికి 16కి.మీ.దూరంలో వుంది. పారిశ్రామికంగా ఎంతో ప్రాశస్త్యంవుండి ఈ ప్రాంతంలో భూగర్భఖనిజాలకు మూలబిందువుగా వుండే చిన్నమల్కాపురం గ్రామానికి 4కి.మీ. దూరంలోవుంది. ఆగ్రామం వ్యవసాయంమీదే ఆదారపడినప్పటికి ఖనిజ సంపదకు కొదవలేని ప్రాంతం కావడం తో ప్రతి ఇంటినుంచి అనునిత్యం చిన్నమల్కాపురంకు ఉపాధికోసం కాలిబాట పట్టాల్సిందే. సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రతిరోజు పడుతూ..లేస్తూ ఆ గ్రామస్థులు చిన్నమల్కాపురంకు చేరుకునేవారు. అన్నిగ్రామాలకు తారురోడ్లువున్నాయని తమ గ్రామం ఏమి శాపం చేసుకుందంటూ ప్రతి ఎన్నికల సమయంలో గ్రామానికి అన్ని పార్టీల నాయకులను ఆ గ్రామస్థులు అర్ధిస్తూనేవున్నారు. అయితే హామీలూ ఇస్తూనే వచ్చారు తప్ప ఆ గ్రామానికి రోడ్డువచ్చిన పాపానపోలేదు. అయితే ఎట్టకేలకు స్వాతంత్ర్యం సిద్దించిన 75ఏళ్ళ తర్వాత ఆ గ్రామానికి రూ.3కోట్లతో తారురోడ్డు మంజూరైంది. ఆ గ్రామమే డోన్ మండలంలోని పెద్దమల్కాపురం. ప్రభుత్వానికి ఏళ్ళతరబడి మైనింగ్ సెస్సును ఆ గ్రామపంచాయితీనుంచి అధికమోతాదులో రాబడిగా వస్తున్నప్పటికి రోడ్డుమొఖంమాత్రం ఆ గ్రామస్థులు చూడలేకపోయారు. తమ బాదను ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి ముందు మోకరిల్లిన గ్రామస్థులకు ఎన్నికలముందు స్పష్టమైన హామీనిచ్చారు. రోడ్డు వేసిన తర్వాతనే మీ ఊరికి వస్తా... రోడ్డుపైనే నడిచివచ్చి రోడ్డును మీకు అంకితంచేస్తానని జనం ముందు మాటిచ్చి మాటను నిలుపుకోవ డంతో రోడ్డు ప్రారంభించే కార్యక్రమా నికి ఆదివారం గ్రామస్థులు ఎంతో అట్టహాస..ఆర్భాటంగా చేపట్టారు.

**4కి.మీ.పాదయా త్రచేస్తూ రోడ్డు ప్రారంభం:**

చిన్నమల్కాపురం గ్రామంనుంచి రూ.3కోట్లు వెచ్చించి పెద్దమల్కాపురం గ్రామానికి వేసిన తారురోడ్డుపై సుమారు 4కి.మీ.బుగ్గన పాదయాత్ర చేపట్టారు. ఇన్నేళ్ళతర్వాత తమ కల నెరవేరపోతొందంటూ గ్రామస్థులు సంతోషంతో బుగ్గనకు స్వాగతం పలికి ఆయనతోపాటు కలసి ఐక్యతాయాత్రలో పాల్గొన్నారు. సుమారు 3గంటలపాటు రోడ్డువెంట జనం సమస్యలు ఓ వైపు వింటూ హోరెత్తిన జనం నినాదాలతో బుగ్గన పాదయాత్ర ఒక దండులా సాగింది. ముఖ్యంగా పెద్దమల్కా పురంతోపాటు చిన్నమల్కాపురం, వలసల గ్రామాలకు చెందిన మహిళలు గ్రామస్థుల ఐక్యతాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్దమల్కాపురం చేరుకోగానే గ్రామమహిళలు మంగళ హారతలతో సైతం ఆయనకు స్వాగతం పలికారు. కాలిబాటన నడిచివచ్చి గ్రామస్థుల ఎన్నోఏళ్ళ సుందర స్వప్నమైన రోడ్డును మంత్రి ప్రారంభించారు.

2లో

# నేడు స్పందన.. యధావిధిగా

**నంద్యాల, నవంబరు 06, ప్రభాతవార్తః** నేడు సోమవారం వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించే స్పందన కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు అందరు ఉదయం 9.30 గంటలకు కలెక్టరు కార్యాలయాల్లో హాజరుకావాలని ఆయన అదేశించారు. జిల్లాకేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ స్పందన కార్యక్రమం యధాతదంగా నిర్వహిస్తున్నట్లు అధికారులందరు అప్రమత్తంగా ఉండి స్పందన కార్యక్రమాని న్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




# విద్యుత్ తీగలు మృత్యుపాశాలు..!

**- విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం**
**- లోకాయుక్త కోర్టుకు బాధితా కుటుంబం**



మిడుతూరు, నవంబర్06, ప్రభాతవార్త ; మరణం రోజుకో విద్యుత్ షాక్ మరణం. రైతుల పాలిట విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారాయి. విద్యుత్ మరణాల్లో అధికంగా వ్యవసాయ కూలీలు రైతులు ప్రాణాలు వదులుతున్నారు. దీంతో మృతుల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. సమస్య జరిగినప్పుడు హడావిడి మినహా శాశ్వత పరిష్కారం శూన్యం. ఇటీవల వరుస సంఖ్యలో విద్యుత్ షాక్‌కు గురై కనురెప్ప పాటులో పలువురు మృత్యువాత పడ్డారు. ఇలా విద్యుత్ షాక్ హత్యలు పరంపర కొనసాగవలసిందేనా..? దీనికి బాధ్యత వహించేవారు లేరా...? వివరాల్లోకి వెళితే.... మండలకేంద్రమైన మిడుతూరులో గత శనివారం కౌలుకు తీసుకున్న పొలంలో కిందకు వేలాడుతున్న లెవెన్ కేవీ విద్యుత్ తీగలకు వ్యవసాయ పనిముట్లు తగిలి విద్యుత్ షాక్‌కు గురైన చింతపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి అనే రైతు తృటిలో ప్రాణాపాయం నుంచి కొన ఊపిరితో బయటపడ్డాడు. ప్రస్తుతం చికిత్స పొందుతూ కోలుకుంటున్నాడు. అయితే షరా మామూలే అన్నట్లు విద్యుత్ సిబ్బంది మరుసటి రోజు అంటే ఆదివారం ప్రమాదం జరిగినా పొలం ప్రాంతం చేరుకుని పరిశీలించారు. ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రాంతంలోకిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు అలాగే చాలా చోట్ల చాలా పొలాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. ఈ విషయం విద్యుత్ అధికారులకు తెలుసు. అయినా నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం. మూడు నెలల క్రితం 49 బన్నూరు గ్రామంలోని జగనన్న కాలనీలో నూతన గృహం నిర్మిస్తుండగా ఇంటిపై వేలాడిన తీగకు పనిచేస్తున్న వ్యక్తికి తగిలి కొన ఊపిరితో బయటపడ్డాడు. అయినా ఇంతవరకు అక్కడ మరమ్మతులు చేపట్టలేదు. ఇటీవల రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్‌పై విద్యుత్ తీగపడి నలుగురు బలయ్యారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇలాంటి సమస్య మిడుతూరు-నందికొట్కూరు మధ్య నున్న పప్పులబట్టి వద్ద వందల వాహనాలు ప్రయాణించే రహదారిపై విద్యుత్ స్తంభం కిందకు వాలి తీగలు భయభ్రాంతులకు గురి చేస్తున్నా పట్టించుకునే విద్యుత్ అధికారులు లేరు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లోని పలు వీధుల్లో సిమెంట్ విద్యుత్ స్తంభాలు భూమికి ఆనుకుని ఉండే స్థంభం వద్ద సిమెంట్ ఊడిపోయి కడ్డీలు బయటపడి అత్యంత ప్రమాదకరంగా ఉయ్యాలలో ఊగుతున్నట్లు ఉన్నా పట్టించుకునే నాథుడే లేదు. కనిపించిన ప్రమాదాలు ఇవి. ఇక కనిపించని ప్రమాదాలు ఎన్నో అని వైకాపా నాయకులు బన్నూరు చంద్రారెడ్డి, ఎర్రబం సుదర్శన్‌రెడ్డిలు ఆరోపించారు. పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నా పట్టించుకునేవిద్యుత్ అధికారులు లేరని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు బిగించడంలో ఉన్న శ్రద్ధలో ఈ సమస్య పరిష్కారంలో విద్యుత్ అధికారులు లేరని



వాపోయారు.

ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి మరో ప్రమాదం జరగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదురో్కవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ విషయంపై బాధ్యత కుటుంబీకులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై లోకాయుక్త కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారని తెలిసింది. విద్యుత్ అధికారుల మాటలకు చేతలకు పొంతన ఉండదని, ఈ సమస్యపై న్యాయం కోసం లోకాయుక్త కోర్టును ఆశ్రయిస్తామని బాధితా కుటుంబీకులు విలేకరులకు తెలిపారు.

# శాసనమండలి సమరాంగణ సెగ..!

(తరువాయి) ప్రధాన అభ్యర్థులుగా భావిస్తున్న పీడీఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు చాపకింద నీరులా చొచ్చుకుపోతున్నారు.. ఇక వైకాపా మద్దతు అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ మద్దతు అభ్యర్థి భూమిరెడ్డి నారాయణరెడ్డిలు కూడా ప్రచారంలో ముమ్మరంగానే ఉన్నట్లు తెలుస్తోంది..

**నేటితో ఓట్ల నమోదుకు చివరి తేదీ:**

సాధారణ ఓట్లకు ఎంఎల్‌సీ ఓట్లకు ఎంతో తేడా ఉంటుంది.. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి సాధారణ ఓట్లను నమోదు చేసుకుంటారు.. ఓట్ల నమోదుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాలో తొలగింపులు చేర్పులు, సవరణలు జరుగుతుంటాయి.. అయితే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలు జరిగినప్పుడు పాత ఓటర్ల జాబితా చెల్లుబాటు కాదు.. నూతనంగా నిర్దేశిత కార్యాలయాల్లో సంబంధిత ఫారాలను సమర్పించి నమోదు చేసుకోవాల్సిందే.. ఈ ఓట్ల నమోదు గత నెల నుంచి అన్ని పార్టీల అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్నారు.. సోమవారం ఓట్ల నమోదుకు చివరి రోజు కావడంతో మరింత ముమ్మరంగా అనుకూలమైన వారిని ఓట్ల చేర్పించుకునేందుకు చర్యలు చేపడుతున్నారు..

**సమరాంగణ వేడిమి:**

గతంలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలంటే పార్టీలు పెద్దగా ఆసక్తి చూపించేవి కావు.. ఆయా నియోజకవర్గాల్లో ఉపాధ్యాయ యూనియన్లకే పట్టు ఉండటంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు నిలబడినా గెలిచే పరిస్థితి లేకపోవడంతో రాజకీ పార్టీల్లో కూడా ఆసక్తి ఉండేది కాదు.. అయితే గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో మాత్రం రాజకీయ పార్టీలు బదిలో ఉండేవి.. అయితే ఈ దఫా అటు ఉపాధ్యాయ నియోజకవర్గంలోనూ, ఇటు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలోనూ తమ సత్తా చాటాలని అధికార పార్టీయే రంగంలోకి దిగడంతో ఎంఎల్‌సీ సమరాంగణం వేడిమి పుంజుకుంది.. దీంతో నువ్వా నేనా అనే రీతిలో ఏమైనప్పటికి ప్రస్తుతం జరుగుతున్న ఎంఎల్‌సీ ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికలైనప్పటికీ ఎంఎల్‌ఏ ఎన్నికలను తలపిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.. కాగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎంఎల్‌సీ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ ఎన్నికల కోసం అధికారులు జంబో పద్ధతిలో బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేస్తున్నారు..

# సచివాలయాలలో దొపిడీ షురూ...

**(తరువాయి)** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో సచివాలయాలయ వ్యవస్థ ఒకటి ఆ సచివాలయాలు సేవలు అందించడంలో కన్నా డబ్బులు దండుకోవడంలోనే ముందున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధిదారులే వారి ప్రధాన టార్గెట్. అలాగని ఇతర సేవలు అందించడంలో ఉచిత సర్వీస్ ఇస్తున్నారు అనుకుంటే పొరపాటే. ఇందులో కూడా అదే వసూళ్ళ జోరు ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయాలు ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కల్గిస్తున్నాయి. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ వ్యవస్థను రూపొందించారు. గతంలో కూడా రెవెన్యూ వ్యవస్థతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు ఈ సేవలన్నీ అందించేవి. అయితే అక్కడి సిబ్బంది ఎక్కువమందికి సేవలు అందించడంతో అవినీతి జరిగిన పెద్దగా బయటకు వచ్చేది కాదు. ఇక్కడ సచివాలయాల్లో అతి తక్కువ మందికి సేవలు అందించాల్సి రావడంతో అక్కడ జరిగే ప్రతి విషయం ప్రజల్లో చర్చకు వస్తుంది. కుల ధ్రువీకరణ మొదలుకొని ఇసుక పర్మిషన్ల వరకు అన్ని సేవలకు అందిన కాడికి దొచుకోవడమే కార్యక్రమంగా పెట్టుకున్నారు. అందుకు వారు ఉపయోగించే టెక్నిక్ ఒక్కటే సచివాలయ సర్వీస్ కోసం వచ్చే వ్యక్తిని ఒకటికి నాలుగు సార్లు తిప్పుతారు. అది లేదు. సర్వర్ డౌన్ ఉంది. సార్ రాలేదు. స్పందనకు కెళ్ళారు... తాసిల్దార్ కార్యాలయాన్ని కి వెళ్లారు... ఇలా రకరకాల కారణాలతో ప్రజలను తిప్పుతారు. వారు అల్టిమేట్ గా తమ ప్రాంత వాలంటీర్ని సంప్రదిస్తే అక్కడి సిబ్బందికి ఎంతో కొంత ఇస్తే పని అయిపోతుంది అంటూ సూచిస్తాడు. ఇలా ప్రజలను తిప్పించుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు. ఇక ఏదైనా దరఖాస్తులు ఏదైనా సమస్యలు ఉంటే తాసిల్దార్ కార్యాలయంలో అనుమతించరు అంటూ ఒక బాదుడు. లేదా మున్సిపల్ కార్యాలయంలో అంగీకరించరు అంటూ మరో రకంగా బాదుడు. ఇలా సర్టిఫికెట్ల కోసం వెళ్లే వారి నుంచి ప్రతినిత్యం వసూలు జరుగుతున్నట్లు ప్రజలు చర్చించుకున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కొత్తరకం దోపిడి ఉంది ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు డబ్బు వచ్చిందంటే సచివాలయ సిబ్బందిలో కొందరు రాబందులలా వారిని వేధిస్తారు. మరుసటి సంవత్సరం లబ్ధిదారుల జాబితాలో పేరు ఉండాలా ? వద్దా ? అన్న అడుగుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. తాజాగా ఒక ఆటో డ్రైవర్ కు ప్రభుత్వం నుంచి రూ 10,000 వచ్చాయి. వెంటనే సదరు వ్యక్తికి సంబంధించిన సచివాలయ సిబ్బంది ఫోన్ చేశారు. అన్నా పదివేలు వచ్చాయి కదా... మేమే కదా నీ పేరు పెట్టింది... వచ్చే సంవత్సరం కూడా మీ పేరు పెట్టాలి కదా... మరి మాకు ఏమన్నా ఇవ్వాలన్న అంటూ వెంటపడ్డాడు. ఇలా ఒక పథకంలోనే కాదు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులందరినీ వేధించి వెంటపడి దొచుకుంటున్నారు తాజాగా నంద్యాలలో పెన్షన్ విషయంలో ఓ మహిళ నుంచి 1000 రూపాయలు లంచం అడిగిన విషయం వీడియో వైరల్ కావడం తెలిసిందే. ఇక కోసగి ప్రాంతంలో వాలంటీర్ ఏకంగా తనను తృప్తిపరిస్తే గాని ప్రభుత్వ లబ్ధి రానివ్వనంటూ మహిళను వేధించడంపై వార్తలు రావడం తెలిసింది. ఇలా ఒకటి రెండు కాదు చాలా విషయాలు జరుగుతున్నాయి అయితే వారితో చెడ్డ అయితే తర్వాత సంవత్సరం లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేకుండా చేస్తారన్న భయంతో చాలామంది నోరు మూసుకొని కూర్చుంటున్నారు. మరికొందరు ఈ వ్యవస్థ పైన ప్రభుత్వ పనితీరు పైన దుమ్మెత్తి పోస్తున్నారు.

సచివాలయాలలో అవినీతి ఏ స్థాయిలో ఉంది అనే విషయం స్పష్టంగా తెలియాలంటే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులు పరిశీలిస్తే తెలుస్తుంది. కాగా ఫిర్యాదు వచ్చిన తర్వాత సదరు ఏసీబీ నుంచి ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి రాతపూర్వక కంప్లైంట్ ఇస్తావా యాక్షన్ తీసుకుంటాం అని అడిగితే ఎందుకులెండి అప్పుడు వారు డబ్బు తీసుకున్నప్పుడు బాధ అనిపించి మీకు చేశాను. ఇప్పుడు వద్దనిపిస్తోంది ఎందుకంటే ఒకసారి ఫిర్యాదు చేశానంటే మా కుటుంబానికి వచ్చే ప్రభుత్వ పథకాలలో ఏవి కట్ చేస్తారో తెలియదు అంటూ ఫిర్యాదు ఇచ్చేందుకే వెనకడిగేస్తున్నారు. అంతేకాదు సచివాలయాల అవినీతిపై నిఘా విభాగాలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.

సచివాలయాలలో అవినీతి ఏ స్థాయిలో ఉంది అనే విషయం స్పష్టంగా తెలియాలంటే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే ఫిర్యాదులు పరిశీలిస్తే తెలుస్తుంది. కాగా ఫిర్యాదు వచ్చిన తర్వాత సదరు ఏసీబీ నుంచి ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి రాతపూర్వక కంప్లైంట్ ఇస్తావా యాక్షన్ తీసుకుంటాం అని అడిగితే ఎందుకులెండి అప్పుడు వారు డబ్బు తీసుకున్నప్పుడు బాధ అనిపించి మీకు చేశాను. ఇప్పుడు వద్దనిపిస్తోంది ఎందుకంటే ఒకసారి ఫిర్యాదు చేశానంటే మా కుటుంబానికి వచ్చే ప్రభుత్వ పథకాలలో ఏవి కట్ చేస్తారో తెలియదు అంటూ ఫిర్యాదు ఇచ్చేందుకే వెనకడిగేస్తున్నారు. అంతేకాదు సచివాలయాల అవినీతిపై నిఘా విభాగాలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.

అద్భుతమైన సచివాలయ వ్యవస్థ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రత్యేక గుర్తింపు పొందింది. అయితే సదరు సచివాలయ సిబ్బంది ఆ వ్యవస్థను భ్రష్టు పట్టించి ప్రభుత్వ ప్రతిష్టను నాశనం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం లేదు అనలేము. కేవలం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారులు మాత్రమే సచివాలయాలు తనిఖీ చేస్తున్నారు. అసలు ఇన్చార్జీలు అయినా సంబంధిత అధికారులు సచివాలయాలను సందర్శిస్తున్న దాఖలాలు చాలా తక్కువగా ఉన్నాయి. సచివాలయాల జిల్లా ఇన్చార్జిలు నగర ఇంచార్జిలు ఎవరు అన్న విషయం సచివాలయాల సిబ్బందికి పూర్తిగా తెలియదు. ఒక విషయంపై సచివాలయానికి వెళ్తే మాకు తెలియదు స్పందనలో ఫిర్యాదు చేయండి అనే సమాధానం చెబుతున్నారు. చేయాల్సింది మీరే కదా అని అడిగితే మాకు తెలియదు అంటారు. సరే మీ పై అధికారులు ఎవరు అంటే ఎవరో ఒక చిన్న అధికారి పేరు చెప్తారు ఆయన కాదు నగర స్థాయిలో ఎవరు, డివిజన్ స్థాయిలో ఎవరు, జిల్లాస్థాయిలో ఎవరు అధికారి అని ప్రశ్నిస్తే వాళ్ళు ఎవరు ఉండరు మాకు ఇక్కడ ఉన్న చిన్న సారే హోల్ అండ్ సోల్ అంటారు. ఇలా సచివాలయాల సిబ్బందికి సబ్జెక్టు తక్కువ అవినీతి ఎక్కువ అన్న విమర్శ వినిపిస్తోంది. ఇప్పటికైనా సచివాలయ తనిఖీలలో బయోమెట్రిక్ యూనిఫామ్ ఆఫీస్ మైంటైన్స్ మాత్రమే పరిశీలించకుండా చేస్తున్న సేవలలో అవినీతి ఉందా అన్న విషయంపై అధికారులు దృష్టి సారిస్తే ప్రజలకు ప్రభుత్వానికి మంచి జరుగుతుంది

## ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేత

**కౌతాళం, నవంబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మినరసింహస్వామి) రాజగోపురం నిర్మాణానికి మాన్వి వాస్తవ్యులు ఈ.నిర్మల మరియు ఈ.బసవ ప్రకాష్ శెట్టి దంపతులు రూ.1,11,000 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు, స్వామివారి దర్శనం కల్పించి ఆశీర్వాలు, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాండును అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందించామన్నారు. ముమ్మందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్పస్వామి, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**గడివేముల, నవంబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపాన ఎర్రమలకొండలలో వెలిసిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో ఆదివారంనాడు కార్తీక మాసం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఎలిశెట్టి మల్లికార్జున మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా ఆదివారం మరియు సోమవారం పర్వదినాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 70 సంవత్సరాల నుంచి భోగేశ్వరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సోదరులు తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. ఆదివారం నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచమల్లు గోపాలయ్య, ధర్మకర్తలు వెంకటరమణ, యాదవ్ వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోగేశ్వర అన్నదాన ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎలిశెట్టి మధుసూదనరావు, సెక్రటరీ మేడం నాగార్జునగుప్తా, జాయింట్ సెక్రటరీ ఐతా రమేష్, ట్రెజరర్ ఎలిశెట్టి నాగభూషణం, కమిటీ మెంబర్లు ఎల్లా సుబ్బయ్య, ఎల్‌వీఎస్ సత్యనారాయణ, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామిపూజ కార్యక్రమంలో బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,నవంబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన భరతుడు(గురుస్వామి) ఆహ్వానం మేరకు కార్తీకమాసం సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా పోస్టాఫీస్ సమీపంలోని భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే గురుస్వామి భరతుడు అయ్యప్పమాలదారులు, మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.అనంతరం బీసీ ఇందిరారెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,శ్రీను,పెద్దఎత్తున అయ్యప్పమాలదారులు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప యాత్రకు తొలి అడుగు పడి నేటికి ఐదేళ్లు

**పత్తికొండ,నవంబరు 6,ప్రభాతవార్త :** ప్రజా సంకల్ప యాత్రకు తొలి అడుగు పడి నేటికి ఐదేళ్లు పూర్తయిందని పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ పోచం రెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీ శారద వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. జగనన్నకు తోడుగా అక్క,చెల్లెమ్మలకు అండగా ఉంటూ కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న అక్క,చెల్లెమ్మలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సేవాదళ్ పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, సరోజ,దేవరగట్టు లక్ష్మి,వార్డు మెంబర్లు లైట్ నాగరాజు,బోడ సావిత్రి,ఎక్స్ ఎంపిటీసి గణపతి,మాజీ ఉపసర్పంచ్ కోటీశ్వరరావు, గోవిందరాజు, బసన్న,శివ,బోడా సీను మరియు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# 'బుగ్గన'తో గ్రామస్థుల 'ఐక్యతాయాత్ర'..!

**(తరువాయి) "కోట్ల-కెయి'లపై బుగ్గన మాటల తూటాలు:** రోడ్డును ప్రారంభించిన అనంతరం పెద్దమల్కాపురంలో ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు అధ్యక్షతన, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి. జట్పిటిసి బద్దల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రి బుగ్గన ప్రసంగించారు. గతంలో డోన్ నియోజకవర్గంనుంచి ప్రాతినిథ్యం వహించిన కోట్ల - కెయి కుటుంబాల పేర్ల ఊసెత్తకుండా వారిపై బుగ్గన మాటల తూటాలను సందించారు. మీ ఓట్లతో గెలిచి ఎంఎల్ఏలు, మంత్రులు, ఉపముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు కూడా అయ్యారని అయితే మీరు వారిని కోరిన రోడ్డును మాత్రం వేయలేకపోయారని ప్రస్తావించారు. రోడ్డు వేసేందుకు అవకాశం లేదా అంటే ఎటువంటి వాగులు, వంకలు, నదులు అడ్డంకిగాకూడా లేవని, పంచాయితీనుంచి ఆదాయం చేకూరడం లేదాఅంటే మైనింగ్ ఏరియాలో అంతా సవ్యంగానే వుందని మరి రోడ్డు మాత్రం వారికి వేసేందుకు ఎందుకు గుర్తురాలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం పబ్బం గడుపుకోవడానికి ప్రజలకు ఎన్నికల ముందు హామీలను ఇవ్వడం రాజకీయం అనుకుంటే పొరబాటని బుగ్గన కొత్తబాష్యాన్ని అందించారు.

**అభివృద్ధికాదు...కావాల్సింది 'అందలం':** గత పాలకులకు గ్రామాలను అభివృద్ధి చేయాలనుకుంటే చేయవచ్చని అయితే వారికి కావాల్సింది అభివృద్ధికాదని 'అందలం'అని బుగ్గన అన్నారు. ఓట్లతో పదవులను అలంకరించడం మాత్రమే తెలుసని ప్రజలకు సేవచేయడం ఎప్పుడో వదిలేసారని అన్నారు. మనకు ఓట్లువేసి గెలిపించేంది వారికి ఎంతో కొంత మేలు చేసే వారు కావాలన్న నమ్మకం వుంటుందని ఆ నమ్మకం కోసమే పనిచేయాలన్నారు. చేసే మంచిపనులు తరతరాలుగా తలచుకోవాలని చెప్పారు. ఈ గ్రామాలన్నింటిని కలుపుతూ జాతీయ రహదారి రాబోతోందని ఇందుకు దాదాపు 700కోట్లు మంజూరయ్యాయని దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకల్లో ఒక మహర్దశ జరగబోతోందన్నారు. ఒక మంచి పనిచేసినప్పుడు వారినుంచి వచ్చే ఆనందం ఎలా వుంటుందో ఈరోజు మల్కాపురంప్రజల్లో చూస్తున్నానన్నారు. డోన్‌లో రోడ్డు, 100బెడ్స్ హాస్పిటల్ ఈవిదంగా దాదాపు 15వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇది తన ఘనత కాదని మీరు నాపై పెట్టుకున్న నమ్మకమని బుగ్గన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మల్కాపురం క్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బమ్మ, సింగిల్‌విండో మాజీ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, వైకాపా నాయకులు పెద్దమల్కాపురం బాషా, పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు టిఇ దినేష్‌గౌడ్, రైల్వే నాగేంద్ర, దారా హరినాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, డీలర్ జనార్ధన్, ఆర్టీ రమణ, కాలేసా, నాగరాజు, అశోక్, సుమలత, వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, ఆయా గ్రామాల నాయకులు కమలాపురం బుగ్గన జయచంద్రరెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, దర్మారం రాంభూపాల్‌రెడ్డి, చిన్నమల్కాపురం బద్దల నాగరాజు, కొత్తకోట శ్రీను, వెంకటనాయునిపల్లి బాస్కర్‌నాయుడు, కొండపేట సతీష్, డీలర్ కొండపేట క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ అయిన మోటారు స్వాధీనం పిర్యాదారులకు అప్పగింత

**కోవెలకుంట్ల ,నవంబరు 6,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ శివారులోని పొలాల్లో విద్యుత్ మెటార్లు చోరీ కావడము వాటిని సంబందించిన ముద్దాయిలను అరెస్టు చేసి పిర్యాదులకు వాటిని అప్పగించామని యస్ఐ చంద్రశేఖరరెడ్డి చెప్పారు.అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణ శివారులోని పొలాల్లో విద్యుత్ మోటార్లు చోరీ జరిగిందని గత నెల 30వ తేదిన మహమ్మద్ రఫీ అనే రైతు పిర్యాదు చేయడము జరిగిందని చెప్పారు.కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టి నిందితులను గుర్తించి అరెస్టుచేసి మోటార్లను పిర్యాదుదారులకు అప్పగించామని యస్ఐ చెప్పారు.

## ఉపాధి పనులు కల్పనకై కృషి..

**కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త :** మండలంలో ఉపాధి పనులు కల్పనకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధి హామీ పథకం ఏపివో జయరామ్ తెలిపారు.. ఆదివారం మండల కేంద్రమైన కోసిగిలోని బసవన్న కొండ వద్ద ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించారు..ఈ సందర్భంగా ఏపివో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పనులు చేపడుతోందని, ఉపాధి పనులు ఎంతైనా కల్పిస్తామన్నారు.. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వం చేపడుతున్న పనులకు రావాల్సిందిగా కోరారు.. ప్రస్తుతం చేస్తున్న పనులకు సంబందించి బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతోందని, ఎక్కడకో వెళ్లి బాధ పడేకంటే ఇక్కడే ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు.. అనంతరం కోసిగి ఫీల్డ్ అసిస్టెంట్ లోకారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను ఆయన పరిశీలించారు..

## పాదయాత్రలో ప్రజల కష్టలు తెలుసుకోన్న వ్యక్తి సిఎం జగన్

**ఎమ్మిగనూరు రూరల్. నవంబర్ 06 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నలుములలా పర్యటించి ప్రజల కష్ట,నష్టలు తెలిసుకోన్న వ్యక్తి అనాటి మహానీయుడు క్రీశే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే. నాన్న అడుగు జాడలో తనయుడు సిఎం వైఎస్ జగన్‌మెహన్‌రెడ్డి రా ష్ట్రంలో పర్యటించి ప్రజల అభివాదాలతో గెలుపోందరాని సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా వైఎస్ విగ్రహానాకి పూలామాల వేసి నివాళి అర్పించారు, ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి నేటికి ఐదేళ్ల 3648 కిలో మిటర్లు, 2516 గ్రామాలు, 341 రోజులు,134 నియోజకవర్గాలు 124 బహిరంగ సభలు, 55 ఆత్మీయ సమ్మేళనాలు, ఒకే ఒక్కడు రాష్ట్రంలో పర్యటించారని ప్రతిఒక్కరకి అన్ని సదుపాయాలు కల్పించడమే ముఖ్య లక్ష్యం అని నినాదముతో పాలనను అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు, వైస్‌చైర్మన్ నజీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కర్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

## శ్రీ షిర్డి సాయిబాబా మందిర సప్తమ వార్షికోత్సవ వేడుకలు..

**- కార్తీకపౌర్ణమి రోజున ప్రత్యేక భక్తి కార్యక్రమాలు..**

**కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త :** కోసిగి గ్రామ శివార్లో ఉరుకుంద రోడ్డు నందు వెలసిన శ్రీ షిర్డి సాయిబాబా సప్తమ వార్షిక వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నట్లు సాయిబాబా ఋత్విక్ గట్టు రమేష్ సాయి సేవక్ పాండురంగలు తెలిపారు..రానున్న కార్తీకపౌర్ణమి మంగళవారం సాయిబాబా మందిరంలో ప్రత్యేక భక్తి కార్యక్రమాలు ఉంటాయని, ఇందులో బాబాకు పలు సేవా నీరాజనాలు ఉంటాయన్నారు.. ఉదయం సాయిబాబాకు కాకడ హారతి, అలాగు సుప్రభాతం, అభిషేకాలు నిర్వహించబడునన్నారు.. అంతేకాక 8 గంటలకు సాయిబాబా ఉచిత సామూహిక సాయి సత్యవ్రతములు, విరాటీ సాయి స్తోత్రం, బాబావారి నిత్య ప్రార్థన పఠనం ఉంటాయన్నారు.. అనంతరం ఉదయం 10 గంటలకు పూజ్య గురువులు వద్ద దీక్ష తీసుకున్న సాయి ఋత్విక్ రమేష్, సాయి సేవక్ పాండురంగలతో పాటు వివిధ ప్రాంతంల నుండి వచ్చిన సాయిసేవక్‌లచే షిర్డి సాయి తత్సబోధామృతం నుండి సత్సంగ ప్రసంగలు ఉంటాయని, మధ్యాహ్నం బాబాకు మధ్యాహ్న హారతితో కార్యక్రమాలు ముగిస్తాయని వివరించారు.. కావున భక్తులు ప్రతి ఒక్కరు ఈ భక్తి కార్యక్రమానికి హాజరై సాయిబాబా కృపకు పాత్రులు కావలెనని కోరారు..

## 10న చేపట్టే కలెక్టర్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

**- ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి డిమాండ్**

**ఓర్వకల్, నవంబర్06, ప్రభాతవార్త ;** నకిలీ పత్తి విత్తనాలను సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, నకిలీ సీడ్స్‌ను విక్రయించే కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఈనెల 10న చేట్టే కలెక్టర్ కార్యాలయం ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ఏపీ రైతుసంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు నన్నూరు గ్రామంలో కురువ శివరాముడు అనే రైతు పత్తి పొలాన్ని రైతు సంఘం బృ:దం దివారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి. నాగన్న, రైతుసంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్.మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుఉ మల్లేష్, సీఐటీయూ నాయకులు మాసుం బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను ప్రయివేట్ కంపెనీలు యథేచ్ఛగా రైతులకు అమ్మి కోట్ల రూపాయాలు కొల్లగొడుతున్నానయని, రైతులు మాత్రం పత్తి పంట వేసి అప్పులు పాలయ్యారన్నారు. ఈ కంపెనీలపైన గత సంవత్సరం ఉన్నతాధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లి కంపెనీలపైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం కంపెనీలపైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ యేడాది కూడా పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలు వివిధ రాష్ట్రాల నుంచి ప్రాంతాలనుంచి తెచ్చి జిల్లాలో యథేచ్ఛగా రైతులకు అమ్మారన్నారు. ఒక నన్నూరు గ్రామంలోనే దాదాపు 200 మంది రైతులు 1500 నుంచి 2 వేల ఎకరాల్లో సాగుచేశారని, ఇలా జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతులు విత్తనాలను నాటి మోసపోయారన్నారు. పైరు ఏపుగా పెరిగినా కాయలు రాలేదన్నారు. వచ్చినా కాయలు ఎర్రదుమ్ము తెగులు తగిలి రాలిపోతున్నాయని, తీవ్రంగా రైతులు నష్టపోయారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లావ్యాప్తంగా ఏఏ కంపెనీలు ఎంతమంది రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చారో పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంఉంటుందని, నష్టపోయిన రైతులందరూ జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బషీర్, సిద్ధయ్య, నూర్‌బాషా, చిన్నమాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల11 మాజీ సీఎం నారాచంద్రబాబు పర్యటన

**: అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు తరలిరావాలి- శెట్టి,బివి**

**ఎమ్మిగనూరు. నవంబర్ 06 ప్రభాతవార్త:** ఈనెల 11న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ఎమ్మిగనూరులో ఉంటుందని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి, మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తేరుబజార్ ప్రాంతములో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈసందర్భంగా వారు మాట్లాడుతూరా చంద్రబాబు జరుగుతున్న ఆ క్రమ పాలన ఉడేతించి మాజీ సిఎం మాట్లాడుతారని అలాగే ఒక్క చాన్స్ అని రా ప్రన సర్వ నాశనం చేశారని దొర్లనాలు తప్ప అభివృద్ధి ఎక్కడ లేదని వారు కేసులను మాపి చేసుకోవడానికి తప్ప అధికారం ప్రజల కష్టలు వారికి కనపడడమ లేదన్నారు. 11వ తేదిన వచ్చే రూట్ గోనెగండ్ల మండలం నుండి ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రధాన సర్కిల్లో పర్యటించి తేరుబజార్ నందు సమావేశంలో పాల్గొన్న సమావేశంలో మాట్లాడి స్థానిక ఆరెడిది గెస్ట్‌హౌస్ నందు విడిది చేస్తారన్నారు. కావునా ప్రజలు, అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పడిపూజను అడ్డుకోవడం అప్రజాస్వామికం

**హొళగుంద,నవంబర్ 6,ప్రభాతవార్త:** భీమవరంలో అయ్యప్పస్వామి పడిపూజను అడ్డుకోవడం అప్రజాస్వామికమని హొళగుంద మండల అయ్యప్ప స్వాములు బసవస్వామి,మంజునాథ్‌స్వామి, మల్లికార్జునస్వామి,ప్రతాప్‌స్వాములు మండిపడ్డారు. ఆదివారం మాట్లాడుతూ విలేకర్లతో మాట్లాడుతూ భీమవరంలో గత 28సంలు అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహిస్తున్నారని అయితే ఎప్పుడు కూడా పడిపూజకు అనుమతి తీసుకోలేదని అయితే ఈ ఏడాది పోలీసులు వచ్చి పడిపూజకు అనుమతి లేదని అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అనుమతి లేదని ఎలాగ పడిపూజ నిర్వహిస్తారని భక్తులతో పోలీసులు వాగ్వాదానికి దిగి పడిపూజను అడ్డుకోవడం దారుణమన్నారు. భీమవరంలో పోలీసులు పడిపూజను అడ్డుకోవడంతో హొళగుంద మండల అయ్యప్ప స్వాములు,భక్తులు నిరసన తెలిపారు.

## ప్రజాసంకల్ప యాత్రకు ఐదేళ్లు...

**- ఆదోనిలో వైసీపీ కార్యకర్తలు, నాయకుల బైక్ ర్యాలీ - మహానేతకు ఘన నివాళి**

**ఆదోనిటౌన్, నవంబర్06, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు ఆదివారంతో ఐదేళ్లు పూర్తి అయ్యాయి. ప్రజాసంకల్ప యాత్రలోనే నవరత్నాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆదోని పట్టణంలో ఎమ్మెల్యే తనయుడు జయమనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు పార్టీ కార్యాలయం నుంచి గోసానుపల్లె రోడ్డులోని మహానేత విగ్రహం వరకు మోటార్ సైకిళ్లప్రదర్శన చేశారు. మహానేత విగ్రహానికి జలాభిషేకం చేశారు. యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి గజమాలను వేశారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుంచి తిరిగి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, యువనేత జయమనోజ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి గోపాల్‌రెడ్డి, పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దేవా మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన వాగ్దానాలు 100కు 95 శాతం అమలు చేసిన ఘనతసీఎంకే దక్కుతుందని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. యాత్రలో ప్రజలు పడుతున్న సాదకబాధకాలను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే కులమత పార్టీలకు అతీతంగా ప్రజల కష్టాలను తీర్చేవిధంగా నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రిదేనని చెప్పారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి కాని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. 13 జిల్లాలో 341 రోజుల పాటు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర కొనసాగించారన్నారు. 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రామలింగేశ్వరయాదవ్, కిషోర్, సురేష్, చలపతి, అశోక్, దుర్గప్ప, రాజేశ్వర్‌రెడ్డి, చిన్నా, నాయకులు భీమా, అమాన్, రహమాన్, రైల్వే ఈరన్న, చిన్నఈరన్న, మల్లి, కిట్టు, సింహాం నాగేంద్ర, మహిళా నాయకురాళ్లు శ్రీలక్ష్మి, లక్ష్మి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఆదోనిటౌన్, నవంబర్06, ప్రభాతవార్త ;** భీమాస్ కాలేజ్ వద్ద ఆదివారం వాహనాల తనిఖీ చేస్తుండగా నాగరహాల్ గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి స్కూటీపై అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరికృష్ణ తెలిపారు. సదరు వ్యక్తి నుంచి 192 ఓసీ డీలక్స్ విస్కీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ శివప్రసాద్, పీసీలు శ్రీనివాసులు, రోహిత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఉరుసు వేడుకలు

**కౌతాళం, నవంబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని నదిచాగి గ్రామంలో ప్రతి యేటా నవంబర్ నెలలో గారిష్య షరీఫ్ హజరత్ గౌసెపాక్ మరియు హజరత్ సయ్యద్ ఫక్రుద్దీన్ బాబా గంధ: వేడుకలు నిర్వహించారు. ఈనెల 5వ తేదిన గంధం, 6న ఉరుసు వేడుకలను ఘనంగా నిర్వహించారు. దర్గా ధర్మకర్త భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ఫాతెహాల్ నిర్వహించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

## కళ్యాణానికి ముస్తాబైన మూలవిరాట్‌లు

**గడివేముల, నవంబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల దుర్గా భోగేశ్వర ఆలయంలో సోమవారంనాడు నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి మూలవిరాట్లు సిద్ధం చేసినట్లు, కళ్యాణ నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకులు శ్యాంసుందరశర్మ తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని దుర్గా సమేత భోగేశ్వరస్వామి కళ్యాణం తిలకించాలని కోరారు.

## సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్‌కు సతీవియోగం

**పాణ్యం, నవంబర్06, ప్రభాతవార్త ;** సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్ సతీమణి జ్యోతి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తోంది. ఆమె అనారోగ్య సమస్యలతో బాదపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందింది. విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ హుసేన్‌బీ, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష , సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెరుగు శివకృష్ణయాదవ్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బత్తిన ప్రతాప్ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అమ్మవార్ల కళ్యాణం

**పాణ్యం, నవంబర్06, ప్రభాతవార్త ;** మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని సత్రం అధ్యక్షుడు నెరవాటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కురాకుల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా సాయంకాలం జ్వాలాతోరణం, లక్షవత్తుల వెలిగింపు కార్యక్రమం, స్వామి అమ్మవారి పల్లకిసేవ, ఊరేగింపు, ఉయ్యాలసేవ, మొదలగు కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

## యాదవుల కార్తీక వనభోజనాలను జయప్రదం చేద్దాం

**కర్నూలు న్యూసిటి, నవంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలులోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద రుక్మిణి సమేత శ్రీకృష్ణుని దేవాలయం నందు యాదవ పెద్దలు సమావేశమయ్యారు. సమావేశంలో తిమ్మయ్యయాదవ్, అయ్యన్నయాదవ్, శేషఫణియాదవ్, లోక్‌నాథ్ యాదవ్, శ్రీరాములు యాదవ్, ప్రభాకర్‌యాదవ్, కెసి రాముడుయాదవ్, ఓంకారయాదవ్, తిక్కన్నయాదవ్, రాజు యాదవ్, సదానందం యాదవ్, మధు, వెంకటరాముడు, శేఖర్‌యాదవ్ మొదలైన యాదవ పెద్దలు పాల్గొని మాట్లాడుతూ ఈకార్తీక మాసంలో ఈనెల 20వ తేదిన యాదవుల వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించాలని యాదవ పెద్దలు నిర్ణయించారు. యాదవులందరు ఐక్యమత్యంతో ఉండి సామాజికంగా, రాజకీయంగా, వ్యాపారపరంగా, అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని ఈకార్తీక వనభోజనాలు ఆభగవంతుని అశీస్సులతో ఉండాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. యాదవులంతా తరలివచ్చి అన్ని రంగాల వారు అన్ని వృత్తుల వారు ఒకరినొకరు పరిచయం పెంచుకొని ఈకార్తీక వనభోజనాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వెబ్ అప్షన్స్ నమోదుచేసుకొండి

**కర్నూలు విద్య, నవంబరు 6, ప్రభాతవార్త:** నగరంలో డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటిలో 2022-23 విద్యాసంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికై ఏపీ పిజి సెట్ 2022లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ఈనెల 10 లోపు వెబ్ అప్షన్లు నమోదుచేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. పిజి సెట్ 2022లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డా.అబ్దుల్‌హాక్ ఉర్దూ యూనివర్శిటిలో ఎం ఎ విభాగంలో ఇంగ్లీషు, ఎకనామిక్స్, ఉర్దూ, సోషల్ వర్క్, ఎం కామ్, ఎంఎస్‌సి, కంప్యూటరు సైన్స్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులన్నారు. విద్యార్థులు హెచ్‌టిటిపిఎస్//సిఇటిఎస్ఎపిఎస్‌సిహెచ్ఇ.ఎపి.జిఓవి.ఇన్/ఎపిపిజిసిఇటి2022 వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యారు ్థలు వెబ్ అప్షన్స్‌లో డాక్టర్ అబ్దుల్‌హాక్ ఉర్దూ యూనివర్శిటి కరూ ్నలును ఎంపిక చేసుకోవాలన్నారు.

## మాదాసి, మాదారి కురువలను ఎస్సీల్లో చేర్చుతూ జిఓ

**నంద్యాల, నవంబరు 06, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మాదాసి మాదారి కురువలకు చెందిన వారికి ఎస్సీ కులం సర్టిఫికెట్‌గా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి ప్రభుత్వ ఉత్తర్వుల్లో జిఓ నం. 53 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి రెగ్యులైజేషన్ కమ్యూనిటి సర్టిఫికెట్ యాక్టు 93 మేరకు ఈ ఉత్తర్వులు జారీచేశారు. కులం, నెటివిటి, పుట్టినతేది సర్టిఫికెట్లను రూల్‌నం. 1997 ప్రకారం ఈసర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు పేర్కొంది. 26వ నం.మేరకు మాదాసి కురువ, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు రాష్ట్రంలోని తహశీల్దారు అందరు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిఓను వెంటనే అమలుచేయాలని రాష్ట్రంలో ఏవరికి ఇబ్బంది పెట్టకుండా చేయాలన్నారు.

## వాహనాలు వేలం

**కోవెలకంట్ల,నవంబరు 6,ప్రభాతవార్త :** అక్రమ మద్యము సరాఫరా చేస్తు పోలీసులకు పట్టుబడ్డ వాహానాలను నేడే డియస్‌పి అదేశాల మేరకు వేలము నిర్వహిస్తున్నట్లు యస్ఐ చంద్రశేఖరరెడ్డి చెప్పారు.సబ్ డివిజన్ పరిదిలో ఉన్న కోవెలకుంట్ల కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ సంజామల, రుద్రవరము, చాగలమర్రి, అళ్లగడ్డటౌన్,రూరల్, శిరువెల్ల, దొర్నిపాడు, రేవనూరు,పోలీసు స్టేషన్‌ల పరదిలో పట్టుబడ్డ వాటిని నేటి ఉదయం వేలం నిర్వహిస్తున్నట్లు అయన చెప్పారు. వేలంలో పాల్గొని వాహనాన్ని దక్కించుకున్నవారు వెంటనే వేలంలో పాడిన మొత్తంను చెల్లించి వాహనాన్ని స్వాదీనము చేసుకోవాలని చెప్పారు. కోవెలకుంట్ల పోలీసు స్టేషన్‌లో 61 బైకులు, 3అటోలు, 3కార్లు ఉన్నాయని చెప్పారు.

# 'రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామన్న హామీ ఎమైంది ..?

- తహశీల్దార్ పైనే బెదిరింపులకు పాల్పడతారా ..
- రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది : మాజీ ఎమ్మెల్యే బీసీ





**బెలుం(కొలిమిగుండ్ల), నవంబరు 6, ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తి వేస్తామన్న హామీ ఏమైందో వైసీపీ ప్రజా ప్రతినిధులు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామంలో టిడిపి నాయకులు బంగి హుస్సేనయ్య, పోతిరెడ్డి రాఘవరెడ్డి అధ్యక్షతన టిడిపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ బీసీ.జనార్ధనరెడ్డికి తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ఎక్కడ చూసినా టిడిపి నాయకులపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని విమర్శించారు. చివరకు నిన్న మాజీ సిఎం చంద్రబాబు సభలో సైతం రాలు వేశారని ఆరోపి ంచారు. మరోవైపు కొలిమిగుండ్ల మండలంలో జడ్పీచైర్మేన్ పేరు చెప్పి ఒక వైసీపీ కార్యకర్త ఏకంగా మండల మేజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ గారినే బూతులు తిడుతూ బెదిరించడం చూస్తే పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థం చేసుకోవచ్చునని బీసీ జనార్ధనరెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల హామీ మేరకు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తి వేయకపోగా, తాత్కాలిక షెడ్ స్థానంలో చెక్‌పోస్టుకు పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేశారని, జీఓ-65తో నాపరాళ్ల పరిశ్రమకు రూ.42వేలు వున్న డెడ్‌రెంట్ రూ.52వేలకు పెంచారని, రాయల్టీ మొత్తాన్ని కూడా పెంచారని, లక్షలాది రూపాయాలు సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలన్న నిభంధన తెచ్చారని, ముఖ్యమంత్రి జగన్ తన రివర్స్ పాలనతో ఇక్కడి నాపరాళ్ల పరిశ్రమను కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. హామీలను గాలికి వదిలేసిన ఇక్కడి వైసీపీ నాయకులు సిగ్గు పడాలని విమర్శించారు. రాయల్టీ, ఇతర నిభంధనలు సడలించి, పత పద్దతిలో నాపరాళ్ల పరిశ్రమ కొనసాగేలా చూడాలని బీసీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు అనేక నిభంధనలు పెడుతూ కోతలు కోస్తున్నారని బీసీ విమర్శించారు. మద్యపాన నిషేధం అటకెక్కిందని, విద్యుత్ చార్జీలు ఇష్టానుసారంగా పెంచారని, పెట్రోల్, డీజల్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారని బీసీ విమర్శించారు. తన హాయాంలో బెలుం గ్రామంలో రూ.2.25కోట్లు బెచ్చించి సిసి రోడ్లు వేశామని, నీరు-చెట్టు పలు పనులు చేపట్టామని వివరించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను బెదిరించి, ఇబ్బందులకు గురిచేస్తే, వచ్చేది తెదేపా ప్రభుత్వమేనని, తిరిగి అంతకు రెట్టింపు చెల్లిస్తామంటూ బీసీ జనార్ధానరెడ్డి వైసీపీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, టిడిపి సీనియర్ నేత ఐవి పక్కీరారెడ్డి, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్.లక్ష్మీరెడ్డి, నంద్యాల ప్రసాదు, హుశేన్‌రెడ్డి, కమ్మవారిపల్లె రాందాస్, కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంకల్పయాత్రకు ఐదు సంవత్సరాలు



6ప్రజా సంకల్పయాత్ర పూర్తి చేసి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా కల్లూరు మండలంలోని శరీన్‌నగర్‌లో వైఎస్సార్ సర్కిల్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసి ఐదు సంవత్సరాలు అయినందున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని ఇచ్చిన ప్రతి హామీని ఏ ఒక్కటి మరువకుండా ప్రతిది నెరవేరుస్తూ మహాత్మా గాంధీ కలలను సాకారం చేసి సచివాలయ వ్యవస్థతో సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజలకు,లబ్దిదారులకు అందే విధంగా రూపుదిద్దడమే కాకుండా కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరికి బాసటగా నిలుస్తూ దేశానికే ఆదర్శమైన పాలన చేస్తున్న నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సానా శ్రీనివాసులు,సుదర్శన్‌రెడ్డి,జయరామ్,డిప్యూటీ మేయర్ రేణుక,లక్ష్మికాంతరెడ్డి,కల్లూరు మండల జెడ్పీటీసీ అలా ప్రభాకర్‌రెడ్డి,వెంకటేశ్వర్లు,సందెపోగు శివ,పలువురు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే తమ ధ్యేయం

- ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,నవంబరు 6,ప్రభాతవార్త :** గ్రామాభివృద్దే తమ ధ్యేయమని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఈ సందర్బంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బిసి కాలనీలో విద్యుత్ స్థంబాలు,వీధిలైట్లు లేక బిసి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బిసి కాలనీవాసులకు విద్యుత్ స్థంబాలు,విద్యుత్ దీపాలు వేసి కాలనీవాసులకు రాత్రి వేళల్లో ఎలాంటి ఇబ్బందులు,అవస్థలకు గురికాకుండ చేశామన్నారు. కాలనీలో వీధిదీపాలు వేయడంతో కాలనీవాసులు హర్షం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుమెంబర్ కొండయ్య,గోవిందప్ప,కాంత్, రంగన్న,వీరేష్,పెద్దరంగప్ప,అంజిని తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ముఖ్యమంత్రి

- వైసిపి రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం,నవంబర్ 6,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం పరపాలనలోకి వస్తే మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి నేటివరకు మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు .ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి ఐదు సం.లు పూర్తి అయిన సందర్బంగా వైసిపి కార్యకర్తలు,నాయకులు,అభిమానుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు.స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో బాణసంచా కాల్చి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నా రు.అందరికి కేక్ తినిపి ంచి ఆనందం పంచుకున్నారు.అంతకుముందు ర్యాలీ నిర్వహించి,రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వ నాథ్‌రెడ్డి,నల్లగౌను రామకృష్ణారెడ్డి,అశోక్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,మల్లికార్జున,వైస్ ఎంపిపి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుంది

**నందికొట్కూరు,నవంబర్ 6,ప్రభాతవార్త:** ప్రజా సంకల్ప యాత్ర ప్రజల కష్టాలు చూచి వారికి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ అన్నారు. వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేసి 5 ఏళ్ళు పూర్తి అయిన సంధర్భంగా ఎమ్మెల్యే బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరు లోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అలాగే స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణి చేశారు. అనంతరం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పాదయాత్రలో నేను విన్నాను నేను ఉన్నానని ప్రజల కష్టాలను తెలుసుకొని అనంతరం అధికారం చేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ప్రజల మన్ననలు పొందిన సి.యం. అని ఆయన కొనియాడారు. సి.యం. మూడేళ్ళలో చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందాయని, అలాగే సమస్యలు తెలుసుకునేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల తెలుసుకొని పరిష్కారిస్తున్నామని, నియోజకవర్గంలోని కొత్తపల్లి, మిడుతూరు ఎత్తిపోతల పథకాలకు కృషి చేస్తున్నామని, నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక తయారు చేసి ప్రిన్సిపుల్ సెక్రటరి ధనుంజరెడ్డికి నివేదిక ఇచ్చామని దీనిపై సి.యం. సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, పురపాలక సంఘం ఉపాధ్యాక్షులు మొల్ల రబ్బానీ, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్లు మొల్ల జాకీర్, ధర్మారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**రచ్చుమర్రి(మంత్రాయం),నవంబర్ 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త యేసు విద్యుత్‌షాక్‌తో వారం రోజుల క్రితం బెంగళూరులో మృతి చెందాడు.వీరి కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన జనసేన కార్యకర్తలు ఆదివారం యేసు తల్లిదండ్రులకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ నగదుతో పాటు వారి కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందజేశారు.జనసేన పార్టీ రాష్ట్ర సమితి తరుపున యేసు కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని జనసేన పార్టీ మండల నాయకులు యేసేపు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామాంజినేయులు, హనుమేష్, గణేష్,రమేష్, లక్ష్మణ్ణ,వీరేష్,గోపాల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపికి నివాళులర్పించిన శ్రీనివాస్‌రెడ్డి

**మంత్రాలయం,నవంబర్ 6,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన మాజీ ఎంపిపి చంద్రశేఖర్ ఆచారి అనారోగ్యంతో ఆదివారం కన్నుమూశారు.మాజీ ఎంపిపి మృతదేహానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.మండలంలో ఓ మంచి నాయకుడిని కోల్పోయామని ఆయన అన్నారు.వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాక్షించారు.వీరివెంట టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,రాఘున్న,వట్టెప్ప నరసింహులు,మేకల నరసింహులు,రామకృష్ణ, విజయరంగ తదితరులు ఉన్నారు.

## పట్టణంలోని 3వ వార్డుకు రూ. 1.30 కోట్లతో మహార్దశ

**నందికొట్కూరు,నవంబర్ 6,ప్రభాతవార్త:** మున్సిపాల్టి పరిధిలోని 3వ వార్డుకు రూ. 1.30 కోట్లతో మహార్దశ కలిగింది. ఇటీవలే ప్రభుత్వం పట్టణాభివృద్ధి కొరకు రూ.15.39కోట్లు మంజూరు చేసింది. దీంతో వార్డు కౌన్సిలర్ అల్లూరి క్రిష్ణ గత 30 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, వర్షం వస్తే నడిచేందుకు కూడ వీలు కాని పరిస్థితి ఉందని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన ఎలాంటి పనులు కాలేదన్నారు. వైకాపాకు పూర్తిస్థాయిలో ప్రజలు మద్దతు నిచ్చారని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారించాలని కోరడంతో వారు ప్రత్యేక దృష్టిసారించారు. వెంటనే చైర్మన్, మున్సిపల్ కమీషనర్ కిషోర్ రెండు రోజులుగా కాలనీలో పర్యటించి రోడ్లు, డ్రైనేజీలు వేసేందుకు ప్రణాళిక సిద్దం చేసి 29 పనులకు రూ.1.30 కోట్లు మంజూరు చేశారని ఇక వార్డులోని ప్రజల కష్టాలు తీరనున్నాయని, త్వరలో రోడ్లు, డ్రైనేజీల పనులు ప్రారంభమవుతాయని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ర్యాలీ

**వెలుగోడు,నవంబర్ 6, ప్రబాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేసి 5 సంవత్సరాలు పూర్తి కావడంతో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఆదివారం వై.యస్.ఆర్.సి.పి.మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి మదిన సెంటర్ వరకు ర్యాలీ చేసి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. కార్యక్రమంలో యం.పి.పి.లాలం రమేష్, గ్రామ సర్పంచ్ వేలుపల జైపాల్, జడ్పీ కో-ఆప్సన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్‌రెడ్డి, తిరుపంరెడ్డి, షంషీర్‌ఆలీ, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


**శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం,**
**శ్రీశైలం -518101, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**e - ప్రోక్యూర్ మెంట్ టెండరు ప్రకటన**

ఆర్.సి.నం.జి2/7011/2022, తేది.04.11.2022

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం, శ్రీశైలం, నంద్యాల జిల్లా - ఆలయ విభాగం- తేది.01.12.2022 నుండి 30.11.2023 వరకు అనగా ఒక సంవత్సరం కాల పరిమితికి ఈ దేవస్థానమునకు అవసరమైన ఫ్యూర్ టు బై టు కాటన్ సాదా జాకెట్ పీసులు సరఫరా కొరకు 'ఇ'-ప్రొక్యూర్మెంట్ టెండరు కోరబడుచున్నవి.

వివరములకు e-ప్రోక్యూర్ మెంట్ ప్లేస్మెంట్ www.apeprocurement.gov.in లో చూడగలరు.

**ఎస్.లవన్న** ఎమ్.ఏ., బి.ఎడ్,ఎల్.బి.,
డిప్యూటి కలెక్టర్ మరియు
కార్యనిర్వహణాధికారి


## రాళ్లు వేసినా, బాంబులు వేసినా..
## వెనకడుగు వేసేది లేదు

- వచ్చే ప్రభుత్వం టిడిపిదే.... మాజీ మంత్రి అఖిల ప్రియ



**నంద్యాల, నవంబరు 6, ప్రభాతవార్త:** వైయస్ఆర్‌సీపీ నాయకులు హద్దుమీరి ప్రవర్తిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మీరు రాళ్ల వేసినా, బాంబులు వేసినా టిడిపి నాయకులు, కార్యకర్తలు వెనకడుగు వేసే ప్రసక్తిలేదని రాబోయే రోజుల్లో ఇంతకింత అనుభవిస్తారని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి మండలంలో దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయని ప్రజలు తిరుగుబాటు చేసేరోజు దగ్గరలో ఉందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులుఇప్పటికైనా మార్పురావాలని లేనిచో ప్రజలు తరిమికొట్టె రోజు వస్తుందన్నారు. అదిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమం ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసు కొని వారికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఆళ్లగడ్డకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చినరోజు కళాశాల గోడలు పగలగొట్టారని ఇంతవరకు పున:నిర్మించలేదని పేర్కొన్నారు. కూల్చడమనేది వైసీపీ ప్రభుత్వధ్యేయంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలను టిడిపి నాయకులను ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా వైసీపీవారు చేస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం 2024లో వస్తుందని అప్పుడు ఒక్కొక్కరి విషయం తెలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఇప్పటికే చాల వ్యతిరేకత ఉందని ప్రజలపై అధిక పన్నుల భారం వేశారని ఆర్టీసి చార్జీలు,చెత్తపన్ను, నిత్యావసర సరుకుల ధరలు పెంచారని అరోపించారు. సమావేశంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో శిల్పా కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మహానంది, నవంబరు 6, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గోపవరం సమీపంలో ఉన్న మానసిక వికలాంగుల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్‌చేశారు. మానసిక వికలాంగుల కేంద్రంలోని పిల్లల సమక్షంలో కేట్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్పయాత్ర నేటికి ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మండల వైసీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మహానంది మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముందస్తు పుట్టినరోజు వేడుకలు

**వెల్దుర్తి,నవంబర్6,ప్రభాతవార్త :** మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఆదివారం వైకాపా నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డికి చెందిన నూతన గృహప్రవేశ వేడుకలకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్రవైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే శ్రీదేవి బోయినపల్లి గ్రామానికి చేరుకోగానే మేళతాళాలు,బాణసంచాతో అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.నూతనంగా నిర్మించిన ఇంటిలో నిర్వహించిన పూజాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీదేవి,గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి,నర్సింగ్ ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్ శృతి,అశోక్‌కుమార్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.అదేవిధంగా ఈనెల7న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పుట్టినరోజును పురస్కరించుకొని అశోక్‌కుమార్‌రెడ్డి ఏర్పాటుచేసిన కేక్‌ను ముందస్తుగానే ఎమ్మెల్యే చేతుల మీదుగా కుటుంబసభ్యులు,వైకాపా నాయకుల సమక్షంలో కట్ చేయించారు.ఎమ్మెల్యేకు వారు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కంగాటి రాంమోహన్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,వైకాపా నాయకులు మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి, వెంకటనాయుడు,రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి,మాలిక్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ రాజ్యానికి పునాది ప్రజాసంకల్ప యాత్ర

**హొళగుంద,నవంబరు 6,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ రాజ్యానికి పునాది ప్రజాసంకల్ప యాత్ర అని హొళగుంద మండల కన్వినర్ సఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,వైసిపి సీనియర్ నాయకుడు కోగిలతోట శేషప్ప,సోమిరెడ్డి,యువనేత ఎస్‌కె గిరిలు అన్నారు. ఆదివారం హొళగుందలోని స్టేట్‌బ్యాంకు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నేతగా 361రోజుల పాటు ప్రజాక్షేత్రంలో పాదయాత్రగా 3648కి.మీలు నడిచి ప్రజల్లో నేనున్నాను..నేను విన్నాను..అని భరోసా కల్పించి ప్రజా సంకల్పయాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్,శంక్రీ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ వనభోజన కార్యక్రమానికి ఆహ్వానం..!

**ఆలూరు,నవంబరు 6,ప్రభాతవార్త :** ఈ నెల 14న ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాలులో జరుగనున్న కమ్మ మహాజన కార్తీక వనభోజన కార్యక్రమానికి ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడును ఆదివారం ఆహ్వానించినట్లు ఆలూరు కమ్మ మహజన సంక్షేమ సంఘం నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, రామప్ప,క్రిష్ణమనాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గం ఐక్యతకు,సంక్షేమానికి కార్తీక వనభోజనం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏపి,మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల నుంచి కమ్మసామాజిక ముఖ్యనేతలు హాజరవుతారని వారు పేర్కొన్నారు.

## 'జనం మెచ్చేలా జగనన్న పాలన
## - జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల'

**కొలిమిగుండ్ల, నవంబరు 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా చేపట్టిన సుదీర్ఘ ప్రజా సంకల్పయాత్ర (పాదయాత్ర) ద్వారా కోట్లాది మంది ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి ఆశయాలకు అణుగుణంగా, ప్రస్థుతం జనం మెచ్చేలా జగనన్న పాలన సాగుతోందని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి 5ఏళ్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్‌చేసి, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డితో కలిసి జడ్పీచైర్మేన్ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర ఓ చరిత్రాత్మకమని కోట్లాది మంది ప్రజలను కలుస్తూ, వారి సమస్యలు, సూచనలు వింటూ, సుమారు 3648కిలోమీటర్లు, ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర సాగిందన్నారు. ప్రజల గుండె లోతుల్లో నుండి వచ్చిన సమస్యలు, సూచనలే ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టి, మూడు సంవత్సరాల్లో వాటిని అమలు చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్యాల్‌రెడ్డి, కామిని తిమ్మారెడ్డి, కోటపాడు ఈశ్వరరెడ్డి, సర్పంచ్‌లు లాయర్ మహేశ్వరరెడ్డి, నందిపాడు గుర్విరెడ్డి, నాయకులు ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, కుమార్, గొర్విమానుపల్లె జగన్ ఉలువల నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారిగా ఓంకారం ధ్వనించిన..
## అభయారణ్య పుణ్యదామం

-కార్తీకమాస ప్రత్యేకపూజలతో వీరాజిల్లుతున్న శైవక్షేత్రం
-గరలకంటుని సన్నిధానంలో భక్తులు ప్రత్యేక పూజలు





**బండిఆత్మకూరు, నవంబరు 6, ప్రభాతవార్త:** ఓంకారం నామాన్ని జపిస్తే చాలు ముక్కోటి దేవతామూర్తులను స్మరించుకున్నట్లేనని ఇతిహాసాలు చెబుతున్నాయి. అయితే ఓంకారనాదం తొలిసారిగా ప్రతిధ్వనించిన ప్రాంతం ఎక్కడ ఉందంటే నంద్యాల జిల్లాలోని బండిఆత్మకూరు మండల కేంద్రానికి తూర్పుదిక్కున 12 కిలోమీటర్ల దూరంలో నల్లమల అడవిలో కొలువైన సదాశివుడు శ్రీగంగా ఉమా సమేతుడై ఓంకారసిద్దేశ్వరస్వామిగా పూజలు అందుకుంటున్నారు. ఈదేవాలయానికి మరో పేరు ఓంకారక్షేత్రం. ఓంకార స్వరూపుడైన సదాశివుడు కొలువుతీరిన అనేకక్షేత్రాలలో ఓంకారం ఒకటి.యుగాలనాటి పౌరాణిక విశేషాలు, శతాబ్దాల చరిత్రకు తరతరాల భక్తుల విశ్వాసులకు చిరునామ ఓంకారం. మూడుకొండల నడుమ సుందర ప్రకృతిలో సువిశాల ప్రాంగణంలో నిర్మించబడిన ఆలయంలోకి వెళ్లడానికి తూర్పు, దక్షిణ ద్వారాలు ఉన్నాయి. రాతిమండపాలు దాటిన తరువాత ప్రధాన ఆలయానికి ఉత్తరాణ నవగ్రహం మండపం కనిపిస్తోంది. ఈశాన్యంలో పుష్కరిణి ఉంటుంది. గరాభలయంలో చందన విబూది కుంకుమ లేపనాలతో సదాశివుడు సిద్దేశ్వరునిగా లింగరూపంలో భక్తులను అనుగ్రహిస్తుంటారు. అయ్యవారి పక్కనే అమ్మవారు శ్రీగంగా ఉమాదేవిగా భక్తులకు దర్శనమిస్తుంటారు. ప్రతినిత్యం ఎన్నో అభిషేకాలు, అర్చనలు, పూజలు, అలంకరణలు ప్రధాన దేవతా మూర్తులకు జరుగుతుంటాయి. ఈక్షేత్రం ఒక ప్రశాంత సుందర అరణ్యప్రాంతం. స్వచ్ఛమైన, గాలి, పచ్చని ప్రకృతి మొక్కినవారిని దరిచేర్చుకొని కొంగుబంగారంగా నిలిచే పరమేశ్వరుని సన్నిధి. భక్తులకు భక్తి పారవశంతో నింపుతుంది. ఇక్కడి వాతావరణంలో ఓంకారేశ్వరుని సన్నిధానం నందు ఒకరాత్రి నిద్రించిన వారికి అనేక శారీరక, మానసిక రుగ్మతలు కూడ తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ముక్కంటి ఈశ్వరుని దర్శనార్థం వచ్చిన భక్తులకు అవధూత కాశీనాయన భక్త బృందం ఏసమయంలో వచ్చిన వారికైనా నిత్యం అన్నదానం చేస్తుంటారు. ఇలా ఎన్నో ప్రత్యేకతల నిలయం ఓంకారం. దట్టమైన అడవి, ప్రశాంత ప్రకృతుల అహ్లాదకరమైన ప్రాంతంలో శ్రీగంగా ఉమా సమేత సిద్దేశ్వరస్వామి ఆలయం నిర్మితమైంది. 6వ శతాబ్దాంలో ఆలయ నిర్మాణం జరిగిందని చరిత్ర చెబుతున్నా తొలిసారిగా ఏవరు ఆలయాన్ని నిర్మించారన్న విషయం ఇదుమిద్దంగా తెలియదు. అయితే ఎందరో రాజవంశీయులు ఈక్షేత్రాన్ని సందర్శించారని తెలుస్తోంది. స్థానిక నందవంశ రాజులు ఆలయ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని తెలుస్తోంది. ఈ ఆలయాన్ని సంప్తరుషులు ఎందరో సిద్దాంతులు కూడ ఈ ఆలయాన్ని సందర్శించారని అవగతమవుతుంది. మహార్షి వ్యాసుడు ఈఆలయంలో శివలింగాన్ని ప్రతిష్టించారు. శ్రీరాముడుతో పాటు పంచపాండువులు కూడ ఈ ఆలయాన్ని దర్శించి ఓంకారేశ్వరుని ఆశీస్సులు పొందారని పురాణాల ద్వారా స్పష్టం అవుతుంది. ఇక్కడ కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కూడ భక్తులు సందర్శిస్తుంటారు. ఆ పక్కనే ఉన్న అమ్మవారి ఆలయ దర్శనం చేసుకొని ఆశీర్వచనాలు పొందుతుంటారు. ఈక్షేత్రానికి చేరుకోవడానికి ప్రతిసోమవారం, ప్రత్యేక పర్వదినాల్లో నంద్యాల జిల్లా కేంద్రం నుంచి ఆర్టీసి బస్సులు, ఆటోలు నడుపబడుతున్నాయి.

## ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యకరమైన జీవనం

**దేవనకొండ,నవంబర్ 6,ప్రభాతవార్త:** ఆర్గానిక్ ఉత్పత్తులతోనే ఆరోగ్యకరమైన జీవనం మెరుగవుతుందని వేస్టిజ్ ప్రోడక్ట్ ప్రతినిధులు శ్రీనివాసులు,కేతన్ సింగ్,సౌరవ్ సింగ్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో రైతులతో ఆర్గానిక్ ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులు వాడటం తగ్గించి సేంద్రీయ ఉత్పత్తులతో తయారైన మందులను వాడటం వల్ల పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. అదేవిదంగా నిత్య జీవన విదానంలో అనేక ప్రోడక్ట్స్‌తో కూడిన వాటిని వాడటం వల్ల వాటిలో విషతుల్యం అధికంగా ఉంటున్నాయని తమ కంపెనీకి చెందిన వేస్టిజ్ ప్రోడక్ట్స్ వల్ల తయారైన ఉత్పత్తులు ఆరోగ్యకరమైన జీవనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ వేణుకుమార్ మహారాజ్,రైతులు తిరుపాల్,వీరభద్రి,సంపంగి గోవిందరాజులు, యల్లప్ప,లక్ష్మినారాయణ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

**దేవనకొండ,నవంబరు 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుంకనూరు గ్రామంలో దస్తగిరి స్వాముల 5వ ఉరుసు ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉత్సవాలకు ఆదివారం ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరై స్వామి వారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వైసిపి నాయకులు ఆయనకు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ దస్తగిరి స్వామి దర్గాను దర్శించుకోవడం ఎంతో పుణ్యమన్నారు. ఉరుసు సందర్బంగా గ్రామ ఆడపడుచులు,బంధుమిత్రులు పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి,ఎంపిటిసి ఉషారాణి,సర్పంచ్ భర్త గొల్ల రామాంజనేయులు,కుంకనూరు వైసిపి నాయకులు మల్లిరెడ్డి,తలారి రంగన్న, రామప్ప, పరమేష్,వెంకటాపురం రామాంజనేయులు, కిషోర్,రాజు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో కురువలకు పెద్దపీట

**చిప్పగిరి,నవంబరు 6,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్ని పదవులలో అందరికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నారని వైస్ ఎంపీపి నరసింహులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో వైసీపి కార్యలయంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వైసీపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణల సహకారంతో నంచర్ల గ్రామంలో ఒక బేల్దారిగా పనులు చేసుకుంటున్న నన్ను వైస్ ఎంపీపి పదవి భాద్యత చేపట్టేలా చేశారన్నారు. అలాగే ఆలూరు నియోజక వర్గంలో హొళగుంద మండలానికి చెందిన ఒక సాదాసీదా మహిళ బుజ్జమ్మకు జిల్లా పరిషత్ వైస్ చైరమన్‌గా పదవి ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్‌గా,జడ్పిటీసి సభ్యులుగా కురవలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా కురువలను గుర్తించలేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక కురువలకు ఎస్‌టి రిజర్వేషన్ జీవో కూడా వచ్చేలా చేశాడన్నారు. కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు అలాగే వైసిపి కన్వీనర్ నారాయణకు భవిష్యత్తులో కూడా తమ సహాయ సహకారాలు అందించుటకు ముందు ఉంటామన్నారు.

## భక్తులకు అన్నప్రసాద వితరణ

**మహానంది, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది శైవక్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా హైదరాబాద్‌కు చెదిన శ్రీశైలం గౌడ్, కూన వెంకటేష్‌గౌడ్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కార్తీకమాసం అంతా నిర్వహిస్తారు. ఆలయ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాల నుంచి శ్రీశైలం గౌడ్ కార్తీకమాసం అంతా భక్తులకు అన్నదానం చేస్తు క్షేత్రానికి వచ్చిన భక్తుల అకలితీరుస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఒ మధు, ఆలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# అధికారం మనదైతే ఆ అభివృద్ధే వేరు.. అన్న మాట అక్షరసత్యం చేస్తూ..



(ఫైల్‌ఫోటో)



**బేతంచెర్ల,నవంబర్6,ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గంలో 2019 ఎన్నికల ప్రచారం అధికారం మనదైతే ఆ అభివృద్ధే వేరు అన్నమాటను అక్షరసత్యం చేస్తూ నియోజకవర్గ ప్రజల ఊహకు కూడా అందని అభివృద్ధిలో భాగంగా ప్రపంచంలో ప్రఖ్యాతి పొందిన బిల్లసర్గం గుహలను ఆధునీకరిస్తూ పరిసర ప్రాంతాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతూ బేతంచెర్ల మండల ప్రజలు కలలో కూడా ఊహించని జాతీయ రహదారి అనుసంధానం,విద్యాసంస్థలు,వైద్యశాలలు ఏర్పాటుచేస్తూ మరో శతాబ్దంపాటు చెరగని ముద్ర వేస్తూ నియోజకవర్గంలో తాగునీటి శాశ్వత పరిష్కారంతోపాటు కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తున్న ఓ ఆర్థిక మంత్రివర్యా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కనీసం ఒక్కసాగునీటి కాలువ సైతం లేని ఏకైక నియోజకవర్గమైన డోన్ నియోజకవర్గానికి సాగునీటి సౌకర్యాన్ని కల్పించే విధంగా మీరు దృష్టిసారిస్తే సుసాధ్యం చేస్తారని నియోజకవర్గ రైతాంగం, ప్రజలు కొండంత ఆశగా ఎదురు చూస్తున్నారు.అనుకున్న విధంగానే రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం 2019 జూన్ 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచే అధికారం మనదైతే ఆ అభివృద్ధే వేరన్న విధంగా నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారు.ఇందులో భాగంగా చెన్నంశెట్టిపల్లె నుండి డోన్ వరకు రూ.400కోట్లతో 340బి జాతీయ రహదారి మంజూరు,ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గం లోని మూడు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడి నివారణకు వాటర్‌గ్రిడ్ ద్వారా రూ.398కోట్లతో 155గ్రామాలకు శాశ్వత తాగునీటి పరిష్కారం చూపించడం జరిగింది.వీటితోపాటు ప్రపంచంలోనే ప్రత్యేకత ఉన్న బిల్లసర్గం గుహలను రూ.2.5కోట్లతో పర్యాటక ప్రాంతంగా మార్చి కుగ్రామమైన కనుమ కిందికొట్టాలను పర్యాటక కేంద్రంగా తీర్చిద్దడం జరుగుతుంది.ప్యాపిలి మండలంలో వాల్మీకి గుహలను ఆధునీకరించడం కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.19వ శతాబ్దం ప్రారంభంలో రావ్‌బహదూర్ శేషారెడ్డి విద్య,వైద్య,సామాజిక కార్యక్రమాలకు చేసిన సేవలు నేటికి మండలంలో బుగ్గన వంశానికి చెరగని ముద్రవేసి ఉన్నాయి.వీటిని దృష్టిలో ఉంచుకుని మరో శతాబ్ద కాలంపాటు చెరగని ముద్రవేస్తూ రెసిడెన్షియల్ స్కూల్,ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిషన్ టూల్స్,స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్,ఐటీఐ,ఉర్దూ స్కూల్,పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. బేతంచెర్ల శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలకు పీహెచ్‌సీ నుండి సీహెచ్‌సీ హోదా కల్పించడం,డోన్ ప్రభుత్వ వైద్యశాలను 100పడకల ఆసుపత్రిగా మార్చి నూతన భవనాన్ని మంజూరు చేయడం జరిగింది.ప్యాపిలి మండలంలో గొర్రెల పెంపకం పై శిక్షణ కేంద్రంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి చక్కని రహదారుల అనుసంధానం చేయడం జరిగింది. ఆధ్యాత్మికంగా శ్రీ గుండాల చెన్న కేశవస్వామి ఆలయ ఆధునీకరణ,ముచ్చట్ల మల్లికార్జునస్వామి,శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయాల అనుసంధానం ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలోని అన్ని సమస్యల పై దృష్టిసారించిన ఆర్థిక మంత్రివర్యా బేతంచెర్ల మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పటికి ఇటీవల మనిషి జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా రంగురాళ్ల పరిశ్రమ పూర్తిగా దెబ్బతినింది.ఇక డోన్, ప్యాపిలి మండలాలు పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నాయి.ఇందులో భాగంగానే నియోజకవర్గంలో దాదాపు 1.50లక్షల ఎకరాలలో వర్షాధార పంటలను సాగు చేయడం జరుగుతుంది.ఇందులో కేవలం 10శాతం మాత్రమే బోరుబావులు, చెరువుల ద్వారా సాగు చేస్తున్నారు. సాగుభూమి అధికంగా ఉన్న కాల్వల ద్వారా కాని,డ్యామ్‌ల ద్వారాకాని సాగునీటి సరఫరా లేకపోవడంతో వేసిన పంటల దిగుబడి అరకొరగా వస్తుండడం దశాబ్దలకాలంగా రైతులపాలిట శాపంగా మారుతూ ఉంది. దీంతో పలువురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చాలానే ఉన్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక ఎకరా అయిన కూడా కాలువల ద్వారా కాని, డ్యామ్‌ల ద్వారా కాని సాగునీరు అందని వ్యవసాయ భూమి ఉంది అంటే అది డోన్ నియోజకవర్గమే.నియోజకవర్గంలో ఎంతో మంది ప్రముఖులు దశాబ్ధాలపాటు ప్రాతినిధ్యం వహించినా జరగని అభివృద్ధిని అతి తక్కువ కాలంలో పరుగులు పెట్టించినా ఓ మంత్రివర్యా సాగునీటిని అందించడం పై దృష్టిసారిస్తే సుసాధ్యం చేస్తారని నియోజకవర్గ ప్రజలు,రైతులు ఆశిస్తున్నారు.



(ఫైల్‌ఫోటో)

## భారీ ఎలక్ట్రికల్ మిషన్లతో.. అదురుతున్న భూమి

- పగుళ్లు బారిన పడుతున్న బిల్డింగులు
- భారీ శబ్దాలకు ఇళ్లు కూలిపోతాయంటున్న స్థానికులు
- ప్రమాదపుటంచున భవనాలు



**పత్తికొండ,నవంబరు 6,ప్రభాతవార్త :** పట్టణంలోని సవారమ్మ కాలనీ,ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన భారీ ఎలక్ట్రికల్ కొలిమి మిషన్ వల్ల ఆ ప్రాంతంలో భూమి దద్దరిల్లిపోతుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎలక్ట్రికల్ కొలిమి సమ్మెట మిషన్ నుండి వచ్చే భారీ శబ్దములతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద ఎలక్ట్రికల్ సమ్మెట మిషనీలతో కొలిమి నుండి వచ్చే శబ్దాల ద్వారా ఇళ్లు పగుళ్ల బారినపడడమే కాకుండ కూలిపోయే ప్రమాదం కూడా ఉందని వారు వాపోతున్నారు. దీంతో ఈ కొలిమి వల్ల పొల్యూషన్ సమస్య కూడా ఉందన్నారు. వారు చేసే సమ్మెట శబ్దాల వల్ల భూమి అదురుతోందన్నారు. ఈ ప్రాంతమంతా నల్ల మట్టితో కలిగిన భూమి కావడం వల్ల ఆ భారీ శబ్దాలకు ఇళ్లకు పగుళ్లు రావడమే కాకుండ కూలిపోయే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయ న్నారు. ప్రాణ నష్టం, ఆస్థినష్టం సంభవించవచ్చునని కావున అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంతం నుండి సమ్మెట మిషన్ కొలిమిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణారెడ్డి సేవలు ఎనలేనివి

-నాడు-నేడుతో మారిన పాఠశాలల రూపురేఖలు

-ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి



**పరమాన్‌దొడ్డి తాండ(మంత్రాలయం), నవంబర్ 6,ప్రభాతవార్త:** మండల పరిదిలోని పరమాన్‌దొడ్డి తాండ గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు 1970లో తన సొంత స్థలం దానం చేసిన కృష్ణారెడ్డి సేవలు ఎనలేనివని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.ఆదివారం పరమాన్‌దొడ్డి తాండ గ్రామంలో ఉన్న ఎస్‌ఎంకెవి ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పథకంలో భాగంగా రూ.3 కోట్లతో పాఠశాల అదనపు గదులు,ప్రహారీగోడ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.అదేవిధంగా పీఠశాల మైదానంలో జరుగుతున్న క్రీడా పోటీలను తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరచారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,మండల విద్యాధికారి మొయినుద్దీన్, కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మికాంత్,చైర్మెన్ భీమయ్య, సర్పంచ్ విజయ భారతి, ఎంపిటిసి ఈరన్న,నాయకులు మధుసుదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి,బసలదొడ్డి ఈరన్న,మాజీ జడ్‌పిటిసి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు రాజధానిపై నోరు విప్పని టీడీపీ నేతలు..!

- సవాలు చేశాను ... స్వీకరించేందుకు ముందుకు రావడం లేదు
- నేనొచ్చాకే... అభివృద్ధి .... కాదనే వారు డిబెట్‌కు రండి
- కోడుమూరులో టీడీపీ పోటీ చేసే దాఖలాలు లేవు
- కోడుమూరులో ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్



**కోడుమూరు, నవంబర్ 6,(ప్రభావార్త) :** ప్రాంతాలు అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణ కోసం న్యాయ పోరాటం సాగిస్తున్నారని కోడుమూరు శాసనసభ్యుడు జరదొడ్డి సుధాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తు్న ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం ఆయన ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించారు. ముందుగా స్థానిక వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రధాన రహదారుల్లో మోటార్ సైకిళ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక వైఎస్ విగ్రహం దగ్గర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహంకు క్షీరాభాషేకం చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో టీడీపీ అనుసరిస్తున్న వైఖరిపై తూర్పారాభట్టారు. మూడు రాజధానులపై వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో కలిగే ప్రయోజనాలు స్ప ష్టంగా వివరిస్తుంటే దీనిని చూసి ఓర్వలేక రాష్ట్రంలో టీడీపీ ప్రజల మధ్య వైషమ్యాలు, విభజించే రాజకీయాలు, మభ్యపెట్టే విధానాలకు పూను కోవడం వంటి ఎన్ని కూయుక్తులు పన్నినా తమ లక్ష్యం మూడు రాజధానులు సాధించడమే ఏకైక లక్ష్యమన్నారు. ఇది ఇలా ఉంటే ఇది వరకు గత 20 సార్లు జిల్లా టీడీపీ నేతలకు సవాలు విసిరాను.. ఇంత వరకు నా సవాల్‌ను స్వీకరించేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదని వ్యంగ్యంగా అన్నారు. వైకాపా ప్రభుత్వం తలపెట్టిన మూడు రాజధానుల వికేంద్రీకరణలో కర్నూలు కూడా రాజధాని అయితే ఈ ప్రాంతం అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. దీనిపై ఇక్కడ ఉన్న టీడీపీ నేతలు కర్నూలు రాజధాని కావాలా.. వద్దా .... అనే విషయం పై స్పష్టత ఇవ్వక పోవడం వల్ల వారికి కర్నూలు జిల్లా అభివృద్ధి కావడం ఇష్టం లేదనేది తెలుస్తోందని చెప్పారు. ఇదే కోవలో ప్రతి పక్ష టీడీపీ నేత నారా చంద్రబాబు నాయుడు కూడా రాయలసీమ అభివృద్ధి కావడం ఇష్టం లేదని, టీడీపీ నేతలంతా ప్రజలను రెచ్చగొట్టే విధానాలు చేస్తూ ప్రాంతాల అభివృద్ధికి పడుతున్నారన్నారు. మరో పక్క ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడంతో టీడీపీ ఉనికి చాటుకునేందుకు ప్రజల్లో కి వస్తున్నారన్నారు. కోడుమూరు నియోజక వర్గంలో వైకాపా నేతలు, నాయకులు,కార్యకర్తలు అంతా సమిష్టికి పనిచేస్తూ ఉండడం వల్లే గత 2014, 2019 ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ ఎన్నికలల్లో సత్తా చాటుతూ వస్తున్నామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో కూడా ఇదే గడ్డపై మరో మారు వైకాపా జెండాను ఎగుర వేస్తామని ధీమావ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీ అభ ్యర్థిని నిలబెట్టుకోలేని పరిస్థితి ఉందని, అందుకే ఆ పార్టీ పొత్తుల రాజకీయాలతో ఈ సారి జరిగే ఎన్నికల్లో కోడుమూరులో టీడీపీ బరిలో దింపే పరిస్థితి లేదన్నారు.

**కోడుమూరులో అభివృద్ధి ఎంతో చేశా... కాదనే వారు డిబెటకు రండి :** గత మూడున్నర ఏళ్లలో తాను కోడుమూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదంటే ఎవరైన ఏ పార్టీ వారైన డిబెట్ రండి అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలుకు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారన్నారు. ఈ కార ్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు అద్దగుల రాజశేఖరరెడ్డి, అద్దుగుల ప్రతాప్‌రెడ్డి, అమడగుంట్ల భీమేశ్వరరెడ్డి, లాయర్ ప్రభాకర్, బలరాం, డాక్టర్ షాకీర్, ప్యాలకుర్తి విజయ్ , అమడగుంట్ల మోదీన్,ఎర్రదొడ్డి మస్తాన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వర్కూరు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## జననేత జగన్ ప్రజాసంకల్ప యాత్రకు.. ఐదు వసంతాలు

- 3,648 కిలోమీటర్ల క్షేత్రయాత్ర
- నేనున్నాను. నేను విన్నాను. భరోసా
- వందకు 90 శాతం హామిలు పూర్తి : ఎమ్మెల్సీ



**నంద్యాల క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయా త్రకు ఐదు వసంతాలు పూర్తి చేసుకునా ్నయని ఎమె ్మల్సీ ఇసాక్‌బాష అనా ్నరు. 3,648 కిలోమీటర్ల ప్రజా క్షేత్రంలో పాదయా త్ర చేసి ప్రజల్లో నేనున్నాను. నేను విన్నాను భరోసా కల్పించారన్నారు. ఆదివారం స్థానిక నంద్యాల ఎమె ్మల్యే శిల్పా నివాసంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్‌చేసి తీపిచేసుకున్నారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాష మాట్లాడుతూ పాదయాత్రలో అడుగడుగునా అశేషప్రజానీకం స్వాగతం పలికిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా నడిచిన పాదయా త్రలో ఎన్నో హామిలు ప్రజలకు ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన తరువాత వందకు 90 శాతం హామిలను పూర్తిచేశారని తెలిపారు.సంక్షేమ ప్రభుత్వంగా భారతదేశం అంతటా మెచ్చుకునేలా ఉన్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీసు ్తన్నాయని స్పష్టం చేశారు. ఇంటింటా ప్రభుత్వ పథకాలు సమృద్ధిగా అందుతున్నాయని తెలిపారు. అప్పటి తెదేపా పార్టీ నాలుగు సంవత ్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని అదోగతి పట్టించిందని అరోపించారు. ప్రజాసంక్షేమాన్ని పక్కనపెట్టి స్వార్థ రాజకీయాలతో పరిపాలన అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కనివీని ఎరగని అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. నాడు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తు పబ్బం గడుపుకుంటున్నారని అరోపించారు. జగన్‌రెడ్డి పరిపాలన చూసి ఓర్వలేక కుళ్లు కుతంత్రాలు పెట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. 2024లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజు, బెస్తసంఘం డైరెక్ ్టరు చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్‌చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సిద్దం శివరాం, కౌన్సిలర్లు షాదిక్‌బాష, మనోరంజనీ, వైసీపీ నాయకులు లక్ష్మినారాయణ, అనిల్ అమృత్‌రాజు, కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ జాకీర్ వుశేన్,మునయ్య, రహంతుల్లా, వైసీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, పార్థసారది, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొండి



– జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

**కర్నూలు క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నగరంలో కొండారెడ్డి బురుజు దగ్గర జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేరుగా వచ్చి కలిసి ప్రజలు తమ సమస్యల గురించి వినతుల ద్వారా తమకు అందజేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నాడు జగనన్న చేసిన పాదయాత్ర... నేడు ఏపికి సంక్షేమపాలన తెచ్చింది

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, నవంబర్6, ప్రభాతవార్త:** నాడు జగనన్న చేసిన ప్రజాసంకల్పయాత్ర (పాదయాత్ర)తో నేడు ఏపికి సంక్షేమపాలన తెచ్చిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైకాపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవి వెల్దుర్తి పాతబస్టాండ్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి రవిరెడ్డి,బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి ,గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,జిల్లా వైకాపా నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నాడు జగనన్న చేపట్టిన పాదయాత్రలో బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన భరోసానే ఎన్నికల మేనిఫెస్టోగా పెట్టారన్నారు.అధికారంలోకి రాగానే ఆ మెనిఫెస్టోలో ఉన్న పథకాలను, హామీ ఇవ్వని పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందిస్తూ దాదాపు 98 శాతం పూర్తి చేశారన్నారు.జగనన్న పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు.జగనన్నను ఎదుర్కోలేక,పార్టీని ఇబ్బంది పెట్టేలా ప్రతిపక్ష పార్టీల నాయకులు నేడు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల నుంచి మనల్ని చంద్రబాబు నాయుడు,పవన్‌కళ్యాణ్ దూరం చేయలేరని ఆమె స్పష్టం చేశారు.5 సంవత్సరాల ముందు దాదాపు 134 నియోజకవర్గాలు,341 రోజులు, 124 బహిరంగసభలు,55 ఆత్మీయ సమ్మేళనాలు,2516 గ్రామాలలో ఒకే ఒక్కడు 3648 కిలోమీటర్ల ప్రజాసంకల్పయాత్ర (పాదయాత్ర) చేయాలని ముఖ్యమంత్రి జగనన్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని పాదయాత్ర చేశాడన్నారు.గత ప్రభుత్వాలు బడుగు,బలహీనవర్గాల వెన్ను విరిచాయని విమర్శించారు.గడపగడపకు వెళితే ప్రజలందరూ ధైర్యంగా జగనన్న మాకు అన్నీ ఇచ్చారు.మరల జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారన్నారు.పాదయాత్ర ఎలా చేయాలో చేసిన పేటెంట్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,నాయకులు ఆగస్టీన్,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి,శ్రీరాంరెడ్డి,వెంకటనాయుడు,అనిల్‌రెడ్డి,బొమ్మన రఘురెడ్డి, గట్టుఆరిఫ్, హఫీజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో రోడ్డు.. ప్రమాదాలు నియంత్రించండి

- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవు



**కర్నూలు క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని, జరిమానల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీస్‌యంత్రాంగం సమిష్టిగా కృషిచేసి రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా 30 తేది నుంచి నవంబరు 5 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యల వివరాలను ఆదివారం విడుదల చేశారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారిపై 312 కేసులు, హెల్మెంటు లేకుండా ద్విచక్రవాహనాలు నడిపిన వారిపై 1,866 కేసులు, మైనర్లపై 3 కేసులు, వన్‌వేలో రాంగ్ రూట్‌లో వెళ్లిన వారిపై 39 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 2,062 కేసులు, అతివేగంగా వెళ్లిన వాహనాలపై 499 కేసులు తదితర కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 34 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించినట్లు అటో డ్రైవర్లకు,ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా, రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలని ఎస్పీ విజ్ఞప్తిచేశారు. పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చన్నారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు,సూచనలు పాటిస్తు ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మద్దిలేటిని దర్శించుకున్న.. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ

**బేతంచెర్ల,నవంబర్6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ ఈవో పాండురంగారెడ్డి,వేదపండితులు ఎస్పీ కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలను కప్పి తీర్థప్రసాదాలను, స్వామివారి జ్ఞాపికలను అందించారు.



## ఫాతేహాలు సమర్పించిన.. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్,నవంబర్6,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హాజరత్ సయ్యద్ అహమ్మద్ బాషా ఖాద్రీ యమని షుత్తారి దర్గా(ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో)గల పీఠాధిపతి హాజరత్ సయ్యద్ హుస్సేన్ బాషా ఖాద్రీ మరియు జెండేవాలె సాహెబ్ దర్గా(పెట్రోల్‌బంకు సమీపంలో) గల పీఠాధిపతి హాజరత్ ముఫ్తి సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ ఖాద్రీ సాహెబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గంధం మరియు ఉరుసు కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు.ఆయా దర్గాలకు వద్దకు మాజీ ఎమ్మెల్యే బీసీ చేరుకోగానే ముస్లిం పెద్దలు స్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయా దర్గాలకు సంబంధించిన పీఠాధిపతులను పూలమాలలతో,శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అత్తార్ జాహీద్ హుస్సేన్,పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,దూదేకుల ఖాసీంబాబులతోపాటు పెద్దఎత్తున ముస్లిం మైనార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

